వార్షిక ఎస్ఎస్ఆర్ ప్రక్రియ




మిగతా 3లో..


# బలగం TV

BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ శనివారం 26, సెప్టెంబర్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8




# సీఈసీపై విచారణకు ఆదేశించండి

- ఆయన చట్టబద్ధ విధుల్ని ఉల్లంఘించారు
- ఇద్దరు ఎన్నికల కమిషనర్ల ఆమోదం లేకుండా నిర్ణయాలు తీసుకున్నారు
- ఆ నిర్ణయాలను, సాఫ్ట్‌వేర్ మార్పులను చెల్లనివిగా ప్రకటించాలి
- ఫారం-6లో మార్పులను రద్దు చేయాలి
- సుప్రీంలో అడ్వొకేట్ శైలేంద్ర పిటిషన్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25 :** దేశ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపిన కేంద్ర ఎన్నికలకమిషన్ వ్యవహారం సుప్రీంకు చేరింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియలో చట్టబద్ధ విధులను విస్మ రించిన ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై క్రిమినల్ విచారణకు ఆదేశిం చాలంటూ పిటిషన్ దాఖలైంది. రాజ్యాంగం లోని ఆర్టికల్ 32 కింద అడ్వొకేట్ శైలేంద్ర మ ణి త్రిపాఠి శుక్రవారం ఈ పిటిషన్‌ను వేశా రు. మిగతా ఇద్దరు ఎన్నికల కమిషనర్ల ఆమోదం లేకుం డా.సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ ప్రారంభించిన, ఆమోదించిన,అమలుచేసిన అన్నినిర్ణయా లు, మార్గదర్శకాలు, ఆదేశాలు, సాఫ్ట్‌వేర్ మార్పు లను రాజ్యాంగ విరుద్ధమైనవిగా, చెల్లనివిగాప్ర కటించాలని సుప్రీంకోర్టును కోరారు. 'సర్' ప్రక్రి యకు సంబంధించిన నిర్ణయాలు, ఫారం-6లో మార్పులు, ఓటర్ల జాబితా డేటా నిర్వహణ అం శాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ మిగతా 3లో..

# ఖైరతాబాద్ బడా గణేశుడికి ఘనమైన వీడ్కోలు



**హైదరాబాద్,సెప్టెంబర్-25 :** భాగ్యనగరం ఆధ్యాత్మిక సంద్రమైంది.. భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. శుక్రవారం ఎటు చూసినా గణనాథుల కోలాహలం.. జయజయ ధ్వానాలతో నగరం పులకించిపోయింది. ఖైరతాబాద్ బడా గణేశుడి విమహానిమజ్జన వేడుకలు అత్యంత వైభవంగా, ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఏడాది 69 అడుగుల భారీ ఎత్తుతో కొలువుదీరిన 'పంచముఖ సంకటహర మహాగణపతి' హుస్సేన్‌సాగర్ గంగమ్మ ఒడికి చేరారు. భక్తుల జయజయధ్వానా మధ్య హుస్సేన్‌సాగర్‌లో ఎన్టీఆర్ మార్గ్ వైపు ఉన్న క్రేన్ నంబర్ 4 వద్ద బడా గణేశుడి నిమజ్జనం విజయవంతంగా పూర్తయింది.ఉదయం 9 : 30 గంటలకు ఖైరతాబాద్‌లో శోభాయాత్ర ప్రారంభమైంది. సెన్సేషన్ థియేటర్, రాజ్‌దూత్ చౌరస్తా, టెలిఫోన్ తెలంగాణ తల్లి చౌరస్తా, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా ఈ శోభాయాత్ర కొనసాగింది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల అనంతరం మధ్యాహ్నం 2:30 గంటలకు హుస్సేన్ సాగర్‌లో భారీ క్రేన్స్ సాయంతో నిమజ్జనం చేశారు. ఖైరతాబాద్ గణనాథుడి చివరి రూపాన్ని చూసేందుకు, నిమజ్జన వేడుకను వీక్షించేందుకు రాష్ట్రాల నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్ పరిసరాలకు తరలివచ్చారు. నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేందుకు వీలుగా హైదరాబాద్ పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టడమే కాకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం నిఘా పెట్టారు.

## 'సర్' వివాదంపై జ్ఞానేశ్ స్పష్టత ఇవ్వాలి



- మూడు ఎన్‌డీఏ భాగస్వామ్య పక్షాల పిలుపు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 25 :** ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సమీక్ష(సర్) విషయంలో ముగ్గురు ఎన్నికల కమిషనర్ల మధ్య విభేదాలు ఉన్నాయని వస్తున్న వార్తలపై వివాదం చెలరేగుతున్న నేపథ్యంలో కేంద్రంలో ఎన్‌డీఏ భాగస్వామ్య పక్షాలైన లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) అధినేత, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, రాష్ట్రీయ లోక్ మోర్చా అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహ, తెలుగుదేశం పార్టీ ఎంపీ లావు /శ్రీకృష్ణ దేవరాయలు శుక్రవారం స్పందిం చారు.ఎన్నికల ప్రక్రియపై ప్రజల ఆందోళనలను ఎన్నికల సంఘం తప్పనిసరిగా పరిష్కరించాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దీనిపై స్పష్టత ఇవ్వాలని పాట్నాలో విలేకరుల సమావేశంలో వారు సూచించారు.

## సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా డిమాండ్

- ఢిల్లీలో ఈసీఐ వద్ద భద్రత పెంపు



**హైదరాబాద్,సెప్టెంబర్-25 :** సీఈసీ జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలంటూ దేశవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతున్న సంగతి తెలిసిందే. ఆందోళనలు జరుగుతున్న దృష్ట్యా ఢిల్లీలోని ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం వద్ద ప్రభుత్వం భద్ర త పెంచింది ప్రభుత్వం. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ సహా వివిధ అంశాలలో ఈసీఐ సభ్యుల మధ్య విబేధాలు తలెత్తిన సంగతి తెలిసిందే. సర్ ద్వారా బీజేపీకి అనుకూలంగా సీఈసీ జ్ఞానేష్ కుమార్ వ్యవహరించారని ప్రతి పక్షాలు ఆరోపిస్తున్నారు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ సహా ప్రతిపక్షాలు డిమాం డ్ చేస్తున్నాయి. ఈ మేరకు ఇప్పటికే దేశంలోని అనేక చోట్ల ప్రతిపక్షాల ఆధ్వర్యంలో ఆందో ళనలు కొనసాగు తున్నాయి. జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎదుట కాంగ్రెస్ ఎమ్మెల్యేలు జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేశారు. అతడు తన పదవికి రాజీనామా చేయాలని, అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. మధ్య ప్రదేశ్, పంజాబ్, పశ్చిమ బెంగాల్‌లలో కూడా ఆందోళనలు జరుగుతున్నాయి.జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయా లని కోరుతున్నారు. ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ఆందోళన చేస్తున్నారు. 2024 లోక్ సభ ఎన్నికలతో పాటు అనేక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని కాంగ్రెస్ మిగతా 3లో..

## భారత్‌లో తగ్గిన ఎల్పీజీ కనెక్షన్లు!..



- దశాబ్ద కాలంలో ఇదే తొలిసారి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25 :** భారత్‌లో దశాబ్దం తర్వాత తొలిసారిగా ఎల్పీజీ సిలిండర్లను ఉపయోగిస్తున్న కుటుంబాల సంఖ్య తగ్గింది. 2026 ఏప్రిల్ నుంచి ఆగస్టు మధ్యకాలంలో యాక్టివ్ కస్టమర్ల సంఖ్య 62 లక్షలు తగ్గి 32.77 కోట్లకు చేరింది. ఉజ్వల పథకంలో కూడా 6 లక్షల మంది వినియోగదారులు తగ్గారు. ఇరాన్‌లో జరుగుతున్న ఘర్షణ కారణంగా గల్ఫ్ ప్రాంతం నుంచి భారత్‌కు ఎల్పీజీ దిగుమతులకు అంతరాయం ఏర్పడింది. యుద్ధానికి ముందు భారత్ దిగుమతి చేసుకునే ఎల్పీజీలో దాదాపు 90 శాతం గల్ఫ్ ప్రాంతం నుంచే వచ్చేది.దిగుమతులకు అంతరాయం ఏర్పడడంతో కొత్త కనెక్షన్లను మిగతా 3లో..

## సీబీఎస్ఈ కొత్త చైర్‌పర్సన్‌గా మన్‌దీప్ కే భండారీ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25 :** సీనియర్ ఐఏఎస్ అధికారి మన్‌దీప్ కే భండారీని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) కొత్త చైర్‌పర్సన్‌గా కేంద్ర ప్రభుత్వం నియ మించింది. భండారీ ప్రస్తుతం జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌కు ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. గతంలో 2018లో ఆయన కేంద్ర మానవ వనరుల శాఖ ప్రైవేట్ కార్య దర్శిగా పనిచేశారు. ఆయన 2001 బ్యాచ్‌కు చెందిన ఏజీఎంయూటీ (అరుణాచల్ ప్రదేశ్, గోవా, మిజోరం, కేంద్రపాలిత ప్రాంతాలు) కేడర్ ఐఏఎస్ అధికారి. సీబీఎస్ఈలో కొత్త డిజిటల్ ఆన్-స్క్రీన్ మార్కింగ్(ఓఎస్ఎం) విధానంపై వివాదం తలెత్తిన కొన్ని నెలల తర్వాత భండారీ నియామకం జరిగింది. జూన్ 2న అప్పటి చైర్‌పర్సన్ రాహుల్ సింగ్, కార్యదర్శి హిమాంశు గుప్తాలను ప్రభుత్వం తొలగించింది.

## రాష్ట్రంలో కొత్తగా 200 కోర్టులు



- హైకోర్టు ప్రతిపాదనల మేరకు జూనియర్ సివిల్ కోర్టులు
- మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే 70..
- వేగంగా విచారణలు, కోర్టులపై భారం తగ్గించే లక్ష్యంతో చర్యలు

వివరాలు 2లో..

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై సుప్రీంలో పిల్



- ఆయన చర్యలపై విచారణ జరపాలని విజ్ఞప్తి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25 :** భారత ప్రధాన ఎన్నికల అధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై విచారణ జరపాలని కోరుతూ సుప్రీం కోర్టులో శుక్రవారం ఒక పిల్ దాఖలైంది. ఓటర్ల జాబితా సవరణ 'సర్'తో పాటు పలు విషయాల్లో మిగతా మిగతా 3లో..

## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఈడీ సమన్లు..

- సెప్టెంబర్ 27న హాజరు కావాలని ఆదేశం



**హైదరాబాద్,సెప్టెంబర్-25 :** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సమన్లు జారీ చేసింది. సాహితి ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. సెప్టెంబర్ 27న ఈడీ ఎదుట హాజరుకావాలని సమన్లలో పేర్కొన్నట్లు సమాచారం.సాహితి ఇన్‌ఫ్రాటెక్ ప్రాజెక్టుల పేరుతో కొనుగోలుదారుల నుంచి భారీగా నిధులు సేకరించి మోసం చేశారనే ఆరోపణలపై తెలంగాణ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద దర్యాప్తు చేపట్టింది. సాహితి ఇన్‌ఫ్రాటెక్ ప్రాజెక్టుల్లో తొలుత సుమారు రూ.248 కోట్ల మేర మోసం జరిగినట్లు మిగతా 3లో..

## తూప్రాన్‌లో మావోయిస్టు లేఖ కలకలం ఇద్దరు అరెస్ట్



వివరాలు 2లో..

## ఆ చర్యను యుద్ధంగానే పరిగణిస్తాం

- ఐరాస వేదికగా భారత్‌ను డైరెక్ట్ గా హెచ్చరించిన పాకిస్తాన్ ప్రధాని



4లో..

## మళ్లీ పల్లి విత్తన లొల్లి

- వేరుశనగ విత్తన సరఫరాలో సర్కార్ వైఫల్యం
- నాగర్‌కర్నూల్ జిల్లాలో రైతుల పడిగాపులు



వివరాలు 3లో..

బలగం TV BALAGAM
balagamtv100@gmail.com

# తూప్రాన్‌లో మావోయిస్టు లేఖ కలకలం.. ఇద్దరు అరెస్ట్




మెదక్ అర్బన్. సెప్టెంబర్ 25 : మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో పోలీస్ స్టేషన్, మున్సిపల్ కార్యాలయం ముందు ఎర్రబట్టపై మావోయిస్టు హెచ్చరికలు రాసినా కేసులో తూప్రాన్ మండలానికి చెందిన ఇద్దరు నిందితులను పోలీ సులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎస్పీ శ్రీనివాసరావు వివరాలను వెల్లడించారు. గత 16వ తేదీన మేడారం సమ్మక్క- సారక్క దేవాలయంలో రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అక్కడ కూడా మావోయిస్టు హెచ్చరికలతో పాటు కరపత్రాలను పంపిణీ చేశారు.ప్రభుత్వ నుంచి స్పందన రాకపోవడంతో తిరిగి తూప్రాన్ పోలీస్ స్టేషన్, మున్సిపల్ కార్యాలయానికి ఎర్ర ఎర్రబట్టపై హెచ్చరికల కరపత్రాన్ని నిందితులు కట్టారని ఎస్పీ తెలిపారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా సోషల్ మీడియా, వ్యూస్ కోసం డబ్బు సంపాదనే ధ్యేయంగా మావోయిస్టు పేరును వాడుకోవడానికి తూప్రాన్ మండలం నాగులపల్లికి చెందిన మధు, చింతకింది శ్రీధర్ పథకం వేసినట్లు తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి శుక్రవారంకోర్టులో హాజరు పరిచామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి నరేంద్ర గౌడ్, ఎస్సై గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహేతర సంబంధం వివాదం..



- పోలీస్ స్టేషన్‌లోనే కొట్టుకున్న ఇరువర్గాలు

హైదరాబాద్,సెప్టెంబర్-25 : వివాహేతర సంబంధం వ్యవహారంలో మొదలైన వివాదం ఉద్రిక్తతలకు దారి తీసింది. పోలీస్ స్టేషన్‌లోనే ఇరు వర్గాలు పరస్పరం దాడి చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. ఈ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకుంది. స్టేషన్‌లోకి దూసుకెళ్లి దాడి చేసుకున్న ఇరువర్గాలను పోలీసులు చెదరగొట్టారు. ఘర్షణకు పాల్పడిన పలువురిని అదుపులోకి తీసుకున్నారు. సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్‌గా మారింది.

## ములుగు జిల్లాలో రోడ్డు ప్రమాదం..

**15 మందికి తీవ్ర గాయాలు**



హైదరాబాద్,సెప్టెంబర్-25 : ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. తాడ్వాయి--పస్రా మధ్య బస్సు, బొలెరో వాహనం ఢీకొనడంతో 15 మంది ప్రయాణికులు గాయపడ్డారు. వరంగల్ నుంచి గుంటూరు వెళ్తున్న బస్సును భద్రాచలం నుంచి మల్లంపల్లి రామచంద్రపుర్ వెళ్తున్న బొలెరో వాహనం ఎదురుగా వచ్చి ఢీకొట్టింది.ప్రమాదంలో 15 మందికి పైగా తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 అంబు లెన్స్‌ల ద్వారా ములుగు దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మిడ్ మానేరు నిర్వాసితులకు వెంటనే న్యాయం చేయాలి

- సీఎం సిరిసిల్ల పర్యటనకు ముందే శ్వేతపత్రం విడుదల చేయాలి..
- డాక్టర్ చెన్నమనేని వికాస్‌రావు

హైదరాబాద్,సెప్టెంబర్-25 :మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డాక్టర్ జేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చెన్నమనేని వికాస్‌రావు డిమాండ్ చేశారు. వేములవాడ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాస్ రావు మాట్లాడుతూప్రాజెక్టు నిర్మాణం కోసం ఇళ్లు, భూములు కోల్పోయిన ముంపు గ్రామాల ప్రజల సమస్యలు ఏళ్లుగా కొనసాగుతున్నాయని, వారికి తగిన పరిహారం, పునరావాసం, ఉపాధి అవకాశాలు కల్పించడంలో గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. మిడ్ మానేరు ప్రాజెక్టు వల్ల 10,683 కుటుంబాలు నిర్వాసితులయ్యాయని పేర్కొన్నారు. వీరిలో ఇప్పటివరకు 5,987 కుటుంబాలు ఇళ్లు నిర్మించుకు న్నాయని, మిగిలిన 4,696 కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. 4,696 ఇళ్ల కోసం ప్రభుత్వం రూ.230 కోట్లు కేటాయించినట్లు గతంలో వార్తలు వెలువడ్డా యని,అయితే ప్రస్తుతం కేవలం 2,889 కుటుంబాలకు మాత్రమే ఇళ్లు మంజూరైనట్లు కథనాలు వస్తున్నాయని, మిగిలిన కుటుంబాల పరిస్థితిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్లు నిర్మించుకునేందుకు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్న కొందరు నిర్వాసితులు ఉపాధి లేక అప్పులు తీర్చలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నీలోజిపల్లి వంటి గ్రామాల్లో ఇళ్లకు తాళాలు వేసే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయ భూములు కోల్పోయిన నిర్వాసితుల్లో సుమారు 15 శాతం మందికి ఇంకా పరిహారం అందాల్సి ఉందని తెలిపారు. ప్రాజెక్టు కోసం సర్వస్వం కోల్పోయిన కుటుంబాలకు కేవలం ఇళ్లు నిర్మించడం మాత్రమే కాకుండా, స్థిరమైన ఉపాధి కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ముంపు గ్రామాల పరిధిలో పరిశ్రమలు, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలు ఏర్పాటు చేయడంతో పాటు యువతకు నైపుణ్యా భివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సెప్టెంబర్ 30న సిరిసిల్ల పర్యటనకు వచ్చేలోపే మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వం సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎంతమంది కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేశారు, ఎంతమేర రుణాలు అందాయి, ఎంత పరిహారం చెల్లించారు, ఇంకా ఎంతమందికి పరిహారం బకాయిగా ఉందనే వివరాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు.నిర్వాసితుల సమస్యలను ఇకపై కూడా నిర్లక్ష్యం చేస్తే రాబోయే రోజుల్లో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# రాష్ట్రంలో కొత్తగా 200 కోర్టులు

- హైకోర్టు ప్రతిపాదనల మేరకు జూనియర్ సివిల్ కోర్టులు
- మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే 70..
- వేగంగా విచారణలు, కోర్టులపై భారం తగ్గించే లక్ష్యంతో చర్యలు



హైదరాబాద్, సెప్టెంబరు 25 : రాష్ట్రంలో కొత్తగా 200 జూని యర్ సివిల్ కోర్టుల ఏర్పాటుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. న్యాయస్థానాలను ప్రజలకు మరింత చేరువ చేయడంతోపాటు ఇప్పటికే ఉన్న కోర్టులపై భారాన్ని తగ్గించేందుకు 33 జిల్లాల్లో అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టులను మంజూరు చేసింది. ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి బి.పాపిరెడ్డి శుక్రవారం ఉత్త ర్వులు జారీ చేశారు.నిజానికి రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 594 అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ అదనపు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టులను, ఆ కోర్టుల నిర్వహణకు అవసరమైన సిబ్బంది, మౌలిక వసతులను మంజూరు చేయాలని రాష్ట్ర హైకోర్టు గత ఏడాది డిసెంబర్ 29న ప్రభుత్వానికి ప్రతిపాదించింది. దానిని పరిశీలించిన ప్రభుత్వం మొదటి దశగా 200 కోర్టులను మంజూరు చేసింది. అవసరమైన సిబ్బంది, మౌలిక వసతుల కోసం ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు పేర్కొంది. కోర్టుల ఏర్పాటు, తదనంతర అంశాలకు సంబంధించి తగిన చర్యలు చేపట్టాలని హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్)కు సూచించింది.

**రాజధాని చుట్టూరానే మూడో వంతు**

ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన 200 జూనియర్ సివిల్ కోర్టుల్లో 71 అంటే దాదాపు మూడో వంతు కోర్టులు గ్రేటర్ హైద రాబాద్, సమీపంలోని మూడు జిల్లాలోనే ఉండటం గమ నార్హం. అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 30, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 25, హైదరాబాద్ జిల్లాలో 16 కోర్టులు ఏర్పాటు కానున్నాయి.ఇక నల్లగొండ జిల్లాకు 10, సంగారెడ్డి, ఖమ్మం జిల్లాలకు 8 చొప్పున, హనుమకొండ, కరీంనగర్, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లా లకు 7 చొప్పున, నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు 6 చొప్పున, భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, పెద్దపల్లి, సిద్దిపేట, వరంగల్ జిల్లా లకు 5 చొప్పున, రాజన్న సిరిసిల్ల జిల్లాకు 4, జనగామ, కామా రెడ్డి, మహబూబాబాద్, మెదక్, నాగర్ కర్నూల్, వికారాబాద్, వనపర్తి జిల్లాలకు3 చొప్పున, జయశంకర్ భూపాలపల్లి, జోగుళా ంబ గద్వాల, మహబూబ్‌నగర్, నారాయణపేట, నిర్మల్ జిల్లాలకు 2చొప్పున, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, ములుగు జిల్లాలకు ఒక్కొక్కటి చొప్పున జూనియర్ సివిల్ కోర్టులు మంజూరు అయ్యాయి.

## మిడ్ మానేరు ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి డిమాండ్లు

- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్ ప్రెస్ మీట్



హైదరాబాద్,సెప్టెంబర్-25 : ఈ నెల 30వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్న సిరిసిల్ల పర్యటనకు వస్తున్న సందర్భంగా, శ్రీ రాజ రాజేశ్వర జలాశయం (మిడ్ మానేరు) ముంపు గ్రామాల నిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్ వేములవాడ మండలంలో పత్రిక సమావేశంలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వికాస్ మాట్లాడుతూ: ప్రతి మిడ్ మానేరు ముంపు గ్రామ నిర్వాసిత కుటుంబానికి 5,04,000 పరిహారం వెంటనే మంజూరు చేయాలని, ఎన్నికలకు ముందు ఇచ్చిన ఉపాధి కల్పిస్తామనే హామీని వెంటనే అమలు చేయాలి. ముంపు గ్రామాల నిర్వాసితుల పెండింగ్ సమస్యలన్నింటినీ తక్షణమే పరిష్కరించాలి.ఇందిరమ్మ ఇళ్ల కింద ఎంతమంది నిర్వాసితులకు ఇళ్లు మంజూరు చేశారు? ఎంతమంది ఇళ్లు నిర్మించుకున్నారు? అనే వివరాలను ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించాలి.ఇప్పటికే అప్పులు, బ్యాంకు రుణా లు తీసుకుని ఇళ్లు నిర్మించుకున్న నిర్వాసితుల సమస్యలకు న్యాయం చేయాలి.మిడ్ మానేరు నిర్వాసితులకు ఇచ్చిన అన్ని హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి. మూడు సంవత్సరాలు గడిచినా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు ఇకనైనా పరిష్కారం చూపాలి."హామీలు కాదు... అమలు కావాలి!మిడ్ మానేరు నిర్వాసితులకు న్యాయం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వేములవాడ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్,సీనియర్ నాయ కులు లింగంపల్లి శంకర్, జింక అనిల్ సురువు వెంకట్, మండల ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్, గుండెకార్ల లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షులు ఎరుగొక్కుల రమేష్, నాయకులు చల్ల నరసయ్య, పోచంపల్లి భాను, పెరంగని మల్లేశం, సంజీవరెడ్డి, కంసాని రాము, రెడ్డవేని రాజు, రెడ్డవేని శ్రీనివాస్, జింక శేఖర్, అంజన్న యాదవ్, కొమిరె అంజన్న, గొడుగు మహేష్, ఎడ్ల హరీష్, మర్రి పెద్ది వికాస్, గుగ్గిళ్ళ చిన్న, బడుగు అంజి, శ్రీనివాస్ రెడ్డి,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, జిల్లా కౌన్సిల్ మెంబర్ జక్కుల తిరుపతి, గొట్టే రామచంద్రం, కొనరవుపేట్ మండల అధ్యక్షులు, ధర్మారం సర్పంచ్ మిర్యాల్కర్ బాలాజీ, రూరల్ అధ్యక్షులు పరమేష్, చందుర్తి మండల అధ్యక్షులు మొకిలె విజేందర్, జిల్లా కార్యదర్శి సురేందర్ రావు చిర్రం తిరుపతి, మంద రాజేందర్, జింక వెంకట్, కొండం శ్రీనివాస్ రెడ్డి,ఎర్ర మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో ఘనంగా వినాయక నిమజ్జనం

- భక్తిశ్రద్ధల మధ్య శోభాయాత్ర..
- పత్యేక పూజలు చేసిన డీఎస్పీ నాగేంద్ర చారి దంపతులు.





హైదరాబాద్,సెప్టెంబర్-25 : ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో వినాయక నిమజ్జన వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిమజ్జన శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు.గ్రామ పురోహితులు, తిమ్మాపూర్ ప్యాక్స్ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి శర్మ, వీర శివాజీ యూత్ సభ్యుల ఆహ్వానం మేరకు సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్ర చారి దంపతులు నిమజ్జన కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం యూత్ సభ్యులతో కలిసి నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ నాగేంద్ర చారి మాట్లాడుతూ వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు. నీటి ప్రదేశాల వద్ద ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ తీగలు, ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలని తెలిపారు. పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. పర్యావరణ పరి రక్షణకు ప్రాధాన్యతనిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. నిమజ్జన శోభాయాత్రలో సీఐ ఓ. వెంకటేష్, ఎస్సై ఎన్. రమేష్ పాల్గొని భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వ హించామని సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు జబ్బర్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది, వీర శివాజీ యూత్ సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో జేఏసీ విఫలం

- బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్

హైదరాబాద్, సెప్టెంబర్ 25: రాష్ట్రంలోని ఉద్యోగుల సమస్యల పరిషారంలో ఉద్యోగ సంఘాల జేఏసీ విఫలమైందని బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్ ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. డీఏలు, పీఆర్సీ అమలు, సీపీఎస్ రద్దు.. ఓపీఎస్ పునరుద్ధరణ, ఈహెచ్ఎస్ సమస్యలు తదితర అనేక అంశాలు ఉద్యోగుల జీవితాలతో ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు. వీటి పరిషారానికి స్పష్టమైన కార్యాచరణ లేకుండా కాలయాపన చేయడం సమంజసం కాదని విమర్శించారు.ఉద్యోగుల ప్రయోజనాల కోసం పోరాడుతున్నామని చెప్పడం కాదని, ప్రతి సమస్యకూ కాలపరిమితితో కూడిన స్పష్టమైన హామీ, కార్యాచరణ ప్రణాళిక, సాధించిన ఫలితాలను ఉద్యోగుల ముందుంచాలని డిమాండ్ చేశారు. 'దసరాకు డీఏ.. దశాబ్దానికి పీఆర్సీ' అనే పరిస్థితి ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తున్నదని ధ్వజమెత్తారు. ఈహెచ్ఎస్ విషయంలోనూ ఉద్యోగుల ప్రయోజనాలపై స్పష్టతనివ్వాలని కోరారు. వెంటనే భవిష్యత్ కార్యాచరణతో స్పష్టమైన ప్రకటన చేయాలని, లేకుంటే జేఏసీ రద్దు చేసి, ప్రత్యక్ష పోరాటాలకు దిగి నిజాయితీని నిరూపించుకోవాలని చంద్రశేఖర్‌గౌడ్ డిమాండ్ చేశారు.



## (మొదటిపేజీ తరువాయి)

## సీఈసీపై విచారణకు ఆదేశించండి

సింగ్ సంధూ, వివేక్ జోషి 14 సందర్భాలలో అభ్యంతరాలను నమోదు చేసిన అంశం బయటికి వచ్చిన విషయం తెలిసిందే.

### అధికారిక విధులను ఉల్లంఘించారు..

ఓటర్ల జాబితాల తయారీ, సవరణ లేదా దిద్దుబాటుకు సంబంధించి అధికారిక విధులను ఉల్లంఘిస్తే శిక్షను ఖరారు చేసే 1950 నాటి ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 32 ఆధారంగా చర్యలు చేపట్టాలని శైలేంద్ర మణి సుప్రీంకోర్టును కోరారు. సీఈసీ, సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ మనీశ్‌గార్గ్, డైరెక్ట ర్ జనరల్(ఐటీ) సీమా ఖన్నా సహా బాధ్యులైన ఇత ర అధికారులపై విచారణ చేపట్టేలా ఆదేశించాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. నిబంధనలకు విరుద్ధం గా ఫారం-6ను మార్చడం, ఓటర్ల జాబితా డేటాను కేంద్రీకరించడం, ఈసీఐనెట్ వ్యవస్థ ద్వారా అర్హులైన ఓటర్లకు న్యాయం చేయడంలో విఫలమవడం వంటి తీవ్రమైన తప్పిదాలకు పాల్పడ్డారన్నారు.

### 13 కోట్ల పేర్ల తొలగింపుపై విచారణ జరపాలి

ఈసీఐనెట్, ఈఆర్ఓనెట్ డేటాబేస్‌లపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని, ఓటర్ల జాబితాల నుంచి 13 కోట్ల పేర్లు తొలగించడంపై దర్యాప్తు చేయాలని శైలేంద్ర మణి సుప్రీంకోర్టును కోరారు. ఇందుకోసం సైబర్ సెక్యూరిటీ, ఐటీ నిపుణుల సహాయంతో, విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో స్వతంత్ర జ్యుడీషియల్ కమిషన్ లేదా ప్రత్యేక దర్యా ప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల పేర్లను జాబితాలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ఈసీ పేరిట ఏకంగా 16.10 లక్షల అప్పీళ్లను కోర్టుల్లో అనధికారికంగా దాఖలు చేయడంలో వ్యక్తిగత బాధ్యత ఎవరిదో తేల్చాలని కోరారు. పిటిషన్‌లో కేంద్రప్రభుత్వం, భారత ఎన్నికల సంఘం, సీఈసీ జ్ఞానేశ్ కుమార్, కేబినెట్ కార్యదర్శి, మనీశ్ గార్గ్, సీమా ఖన్నాలను ప్రతివాదులుగా చేర్చారు.

## సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా డిమాండ్

అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపిం చారు.జ్ఞానేష్ కుమార్‌పై పార్లమెంట్‌లో అభిసంశన తీర్మానం ప్రవేశపెట్టాలని భావిస్తు న్నారు. జ్ఞానేష్ కుమార్ కు వ్యతిరేకంగా కర్ణాటక కాంగ్రెస్ పోలీసులకు ఫిర్యాదు చేసి, ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.ఇదే సమయంలో ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద మరోసారి దీక్ష చేసేందుకు సీజేపీ (కాక్రోచ్ జనతా పార్టీ) సిద్ధమవుతోంది. 48గం టల్లోగా సీఈసీ రాజీనామా చేయకపోతే ఇంకోసారి నిరసనకు దిగుతామని సీజేపీ హెచ్చరిం చింది. ఇలాంటి ఆందోళనల నేపథ్యంలో ఢిల్లీలోని ఎన్నికల సంఘం కార్యాలయం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## భారత్‌లో తగ్గిన ఎల్పీజీ కనెక్షన్లు!..



నిలిపివేయడంతోపాటు క్రియాశీలకంగా లేని ఖాతాలను తొలగించేందుకు కఠినమైన తనిఖీలు చేపట్టారు. మరోవైపు పైపుల ద్వారా సహజవాయువు(పీఎన్‌జీ) అందుబాటులో ఉన్న నగరాల్లో పలువురు ఎల్పీజీ నుంచి పీఎన్‌జీకి మారుతున్నారు. ఇటీవల దాదాపు 6 లక్షల పీఎన్‌జీ కనెక్షన్లు అదనంగా చేరాయి. ముఖ్యంగా దక్షిణ, పశ్చిమ భారతదేశంలో ఎల్పీజీ వినియోగదారుల సంఖ్య ఎక్కువగా తగ్గిన ప్రాంతాల్లో ఈ మార్పు కనిపించింది.

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై సుప్రీంలో పిల్

ఇద్దరు కమిషనర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని దేశ వ్యాప్తంగా కోట్లాది మంది ఓట్లను చోరీ చేసిన జ్ఞానేశ్ కుమార్ చర్యలపై విచారణ జరపాలని ఇటీవల మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా ఈ పిల్ దాఖలైంది.న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి దాఖలు చేసిన ఈ పిల్‌లో తోటి కమిషనర్ల ఆమోదం లేకుండానే జ్ఞానేశ్ ఏకపక్షంగా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేశారని, ఇష్టానుసారం మార్గదర్శకాలు జారీ చేశారని, ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం, ప్రజాస్వామ్యానికి చేటు తెచ్చే చర్యలని పేర్కొన్నారు. ఆయన ఇప్పటివరకు ప్రకటించిన నిర్ణయాలన్నీ చట్టవిరుద్ధం అని ప్రకటించాలని కోరారు.

## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఈడీ సమన్లు..

ఆరోపణలు వచ్చాయి. తదుపరి దర్యాప్తులో ఈ మొత్తం సుమారు రూ.842 కోట్లకు చేరినట్లు ఈడీ అంచనా వేసింది. ఫ్లాట్లు, విల్లాలు నిర్మించి ఇస్తామని చెప్పి ప్రీ-లాంచ్ ఆఫర్ల పేరుతో కొనుగోలుదారుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు సేకరించినట్లు దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది.సేకరించిన నిధుల్లో కొంత మొత్తాన్ని సంస్థకు సంబంధించిన వ్యక్తిగత, కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలకు మళ్లించినట్లు ఈడీ దర్యాప్తులో గుర్తించినట్లు పేర్కొంది. దాదాపు రూ.126 కోట్ల నిధుల దుర్వినియోగం జరిగినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయని తెలిపింది.

### ఎమ్మెల్యే ఖాతాల ద్వారా రూ.2.1 కోట్ల లావాదేవీలపై ఆరా

ఈ కేసులో అరికెపూడి గాంధీకి సంబంధించిన బ్యాంకు ఖాతాల ద్వారా సాహితి ఇన్‌ఫ్రా నుంచి సుమారు రూ.2.1 కోట్లు బదిలీ అయినట్లు ఈడీ గుర్తించినట్లు పేర్కొంది. ఈ లావాదేవీల స్వభావం, ఉద్దేశం, వాటికి సంబంధించిన ఆర్థిక సంబంధాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. మనీలాండరింగ్ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న ఆస్తులు, లావాదేవీలపైనా ఈడీ దృష్టి సారించింది.దర్యాప్తులో భాగంగా ఇప్పటివరకు 56 బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేసినట్లు ఈడీ పేర్కొంది. గతంలో సుమారు రూ.161 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన అధికారులు, మరో విడతలో రూ.12.6 కోట్ల విలువైన ఆస్తులను కూడా అటాచ్ చేసినట్లు వెల్లడించారు. బినామీ పేర్లతో ఆస్తులు కొనుగోలు చేసినట్లు దర్యాప్తులో గుర్తించినట్లు ఈడీ ఆరోపిస్తోంది.

### సాహితి ఇన్‌ఫ్రా ఎండీ అరెస్టు

సాహితి ఇన్‌ఫ్రాటెక్ కేసులో సంస్థ ఎండీ బి. లక్ష్మీనారాయణ, మాజీ డైరెక్టర్ సందు పూర్ణచంద్రరావు తదితరులపై దర్యాప్తు కొనసాగుతోంది. సంస్థ ఎండీ బి. లక్ష్మీనారాయణను 2024 సెప్టెంబర్‌లో ఈడీ అరెస్టు చేసింది. సాహితి ఇన్‌ఫ్రా ప్రాజెక్టులకు సంబంధించిన ప్రకటనల్లో కనిపించిన నటుడు జగపతిబాబును కూడా ఈడీ గతంలో సాక్షిగా విచారించినట్లు అధికారులు వెల్లడించారు.

## సజ్జనార్‌పై అనుచితలు వ్యాఖ్యలను సుమోటోగా తీసుకోవాలి

- బిజెపి నగర కార్యవర్గ సభ్యులు డా.వై.రాజ్ కుమార్



హైదరాబాద్: తెలంగాణ డిజిపి సజ్జనార్‌పై అనుచితల వ్యా ఖ్యలను సుమో టోగా తీసుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తక్షణ మే అరెస్ట్ చేయాలని బిజెపి నగర కార్యవర్గ సభ్యులు డా.వై.రాజ్ కుమార్ రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. సజ్జనార్ గణేషుని మండపాల దగ్గర మరియు ఊరేగిం పుల్లో సినిమా పాటలు, రాజకీయ పాటలు పెట్టొ ద్దనడంలో తప్పేముందని బీఆర్ ఎస్ నాయకు ల ను ప్రశ్నించారు. ఖైరతాబాద్‌లో జరగబోయే ఉప ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు.

## జెన్‌జీ ఓటు గల్లంతు.. 2024 నుంచి నిలిచిన

# వార్షిక ఎస్ఎస్ఆర్ ప్రక్రియ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25: 18 ఏండ్లు నిండిన వారిని(జెన్‌జీ) ఓటర్ల జాబితాలో చేర్చడానికి చేపట్టాల్సిన వార్షిక సవరణ ప్రక్రియ 2024 నుంచి నిలిచిపోవడంపై ఎన్నికల సంఘం(ఈసీ)లో నెలకొన్న అసమ్మతిని కారణంగా ఒక వార్తాకథనం ఎత్తిచూపడంతో కొత్త వివాదం రాజుకుంది. దీనిపై స్పందించిన కాంగ్రెస్ పార్టీ ప్రధాని నరేంద్ర మోదీకి యువత అంటే భయమని ఆరోపించింది. ఎకనమిక్ టైమ్స్ కథనం ప్రకారం 2024 ప్రక్రియ తర్వాత ఓటర్ల జాబితాకు సంబంధించి ఎటువంటి స్పెషల్ సమ్మరీ రివిజన్(ఎస్‌-ఎస్ఆర్) చేపట్టలేదు.18 ఏండ్లు నిండిన వారితో సహా కొత్తగా అర్హత సాధించిన ఓటర్లను నమోదు చేసే ప్రక్రియే ఈ ఎస్ఎస్ఆర్. ఈ ఏడాది కూడా 2026-27 సంవత్సరానికి సంబంధించి ఎస్ఎస్ఆర్ గురించి ఎటువంటి ప్రకటన వెలువడలేదు. సాధారణంగా ఈ ప్రక్రియ మే నెలాఖరులో ప్రకటిస్తారు. ఎన్నికల కమిషనర్లు(ఈసీ) సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి, అలాగే ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ మధ్య ఏకాభిప్రాయం లేకపోవడమే దీనికి కారణమని కథనం పేర్కొంది.ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సమీక్ష(సర్) ఒక సమగ్రమైన ప్రక్రియ కాగా ఎస్ఎస్ఆర్ అనేది ఓటర్ల బాబితాలను నవీకరించడానికి, కొత్తగా అర్హత పొందిన ఓటర్లను చేర్చడానికి చేపట్టే ఒక సాధారణ వార్షిక ప్రక్రియ. 18 ఏండ్లు నిండిన పౌరులను ఓటర్ల జాబితాలో



చేర్చడానికి ఎస్ఎస్ఆర్ ఒక కీలకమైన విధానం. ఈ ప్రక్రియ ద్వారా ఒక నిర్దిష్ట సంవత్సరంలో 18 ఏండ్లు నిండబోయే వారు జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 అనే నాలుగు తేదీల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కలుగుతుంది. దీనివల్ల ఆ సంవత్సరంలోనే 18 ఏండ్లు నిండే వ్యక్తి దరఖాస్తు చేసుకోవడానికి తదుపరి జనవరి వరకు వేచి ఉండాల్సిన అవసరం ఉండదు.ఈసీఐ వెబ్‌సైట్‌ను పరిశీలిస్తే చివరిగా ఎస్ఎస్ఆర్ ప్రక్రియ 2024లో జరిగిందని తెలుస్తుంది. 2025లో బీహార్‌లో సర్ ప్రక్రియ ప్రారంభించారు. ఆ తర్వాత ఇది ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించారు. దీనివల్ల 1950 ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 21 ప్రకారం తప్పనిసరి అయిన రాష్ట్రాలవ్యాప్తంగా ఏటా ఎస్ఎస్ఆర్ నిర్వహించాలనే దశాబ్దాల నాటి సంప్రదాయానికి విఘాతం కలిగింది.

ఎకనమిక్ టైమ్స్ కథనం ప్రకారం సర్ ప్రక్రియ మధ్యలో ఎస్ఎస్ఆర్ అవసరమా అనే విషయంపై సీఈసీ జ్ఞానేశ్ కుమార్ న్యాయపరమైన సలహా కూడా తీసుకున్నారు.ఎస్‌-ఎస్ఆర్ ప్రక్రియను బలంగా సమర్థిస్తూ దానిని తిరిగి ప్రారంభించాల్సిన అవసరాన్ని ఎన్నికల కమిషనర్లు సంధు, జోషి నొక్కిచెప్పినప్పటికీ సీఈసీ చొరవ చూపలేదు. ప్రతి ఏటా 18 ఏండ్లు నిండే వారిని ఓటర్ల జాబితాలో చేర్చడం అవసరమని ఆ ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభిప్రాయం వ్యక్తం చేశారని వార్తా కథనం పేర్కొంది. వార్షిక ఎస్‌-ఎస్ఆర్ ప్రక్రియను సర్ పూర్తిగా భర్తీ చేయరాదని కూడా వారిద్దరూ వాదించారు. 2024 నుంచి ఎస్ఎస్ఆర్ ప్రక్రియ నిలిచిపోవడంతో వేలాది మంది జెన్‌జీ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు. మోదీ ప్రభుత్వానికి, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు సాగిస్తున్న విస్తృత ఓట్ చోరీ ప్రచారానికి ఈ నివేదికలోని అంశాలను ముడిపెట్టడానికి ఇది వారికి ఆయుధాన్ని అందించింది. 2029 లోక్‌సభ ఎన్నికల నాటికి జెన్‌జీ దేశంలోని అతిపెద్ద ఓటర్ల సమూహాలలో ఒకటిగా నిలుస్తుందని అంచనా. ఇది ఏ రాజకీయ పార్టీ కూడా విస్మరించలేని ఒక శక్తివంతమైన ఎన్నికల వర్గంగా మారనున్నది. టైమ్స్ కథనంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ స్పందిస్తూ జెన్‌జీ ఓటర్లను ఓటర్ల జాబితాలో చేర్చకుండా అడ్డుకునేందుకు బీజేపీ ప్రభుత్వం, సీఈసీ కుట్ర పన్నాయని ఆరోపించారు.

## రాష్ట్రంలో వరుస ఎన్నికలు..

- రాబోయే ఆరు నెలలు ఎలక్షన్స్ సందడి



హైదరాబాద్, సెప్టెంబర్ 25: రాష్ట్రంలో వచ్చే ఆరు నెలలపాటు ఎన్నికల కోలాహలం నెలకొననున్నది. వరుస ఎన్నికలతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కనున్నాయి. వీటిలో శాసనసభ, శాసనమండలి, పురపాలక, ప్రాదేశిక ఎన్నికలు న్నాయి. దీంతో రాష్ట్రంలో నగరాలు, పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా ప్రతి గల్లీలో ఎన్నికల సందడి కనిపించనున్నది. రాజకీయ కోణంలో చెప్పాలంటే.. రాష్ట్ర ప్రజల అభిప్రాయం ప్రతిబింబించే ఎన్నికలుగా వీటిని భావించవచ్చు. అందుకే అధికార, విపక్ష పార్టీలు ఇప్పటికే తమ ప్రణాళికలు, రాజకీయ వ్యూహాలకు పదును పెట్టాయి. ఫిరాయింపు ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై ఇటీవల హైకోర్టు వేటు వేయగా, తీర్పును సుప్రీంకోర్టు సమర్థించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఖైరతాబాద్ శాసనసభ స్థానం ఖాళీ అయినట్టే. ఈ మేరకు ఒకట్రెండు రోజుల్లో శాసనసభ, సచివాలయం నుంచి ఎన్నికల సంఘానికి సమాచారం వెళ్లనున్నది. ఆ తర్వాత ఉప ఎన్నికల ప్రక్రియ మొదలవుతుందని రాజకీయ నిపుణులు చెప్తున్నారు. మరోవైపు రాష్ట్రంలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఖమ్మం-వరంగల్-నల్లగొండతోపాటు మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ స్థానాల సభ్యుల పదవీ కాలం మార్చితో ముగియనున్నది. ఈ స్థానాలకు ఎన్నికలను రాబోయే ఆరు నెలల్లోపే పూర్తిచేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించిన ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే మొదలు పెట్టింది. మార్చి నెలాఖరులోపు ఎన్నికల ప్రక్రియ ముగించనున్నారు. అన్ని పార్టీలు ఇప్పటికే అభ్యర్థుల ఎంపికలో నిమగ్నమయ్యాయి.రాష్ట్రంలోని కీలకమైన జీహెచ్ఎంసీతోపాటు కొత్త కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నది. గత ఫిబ్రవరిలో జీహెచ్ఎంసీ పాలకవర్గ కాలపరిమితి ముగిసింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్ఎంసీని మూడు ముక్కలుగా విడగొట్టిన విషయం తెలిసిందే. జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి, సైబరాబాద్ కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. వీటికి త్వరలో ఎన్నికలు జరుగనున్నాయి. వీటితోపాటు వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లకు సైతం ఎన్నికలు బాకీ ఉన్నాయి. మున్సిపాలిటీల్లో సిద్దిపేట, నకిరేకల్, కొత్తూరు, అచ్చంపేట, మందమర్రి, మణుగూరుకు ఎన్నికలు జరుగాల్సి ఉన్నది. వీటిని వచ్చే ఏడాది మార్చి-ఏప్రిల్‌లోపు ముగిస్తారని కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహిస్తారా? లేక విడతలవారీగా ఎన్నికలుంటాయా? అనేది వేచి చూడాల్సిందే.

## ఓరుగల్లు వాసులకు శుభవార్త



- 5వేల కోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్ట్ లో కీలకఅడుగు!

హైదరాబాద్, సెప్టెంబర్ 25: గ్రేటర్ వరంగల్ ప్రజలు మూడు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు మరో కీలక అడుగుపడనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ మహా ప్రాజెక్టుకు రూ.5,257.20 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వు జారీ చేసిన నేపథ్యంలో ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులలో వేగం పెరిగింది. రాష్ట్ర రాజధాని తర్వాత అతిపెద్ద నగరమైన వరంగల్‌లో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే ఈ పథకంలో భాగంగా పనులకు సంబంధించి ఇప్పటికే సీడీఎంఏ డాక్టర్ టీకే. శ్రీదేవి జిల్లా అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు.గ్రేటర్ వరంగల్ మహా నగరానికి సంబంధించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ప్రాజెక్ట్ కు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర సీడీఎంఏ డాక్టర్ టి.కే శ్రీదేవి అన్నారు. హైదరాబాద్ నుండి గ్రేటర్ వరంగల్ మహా నగరంలో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించిన డిపిఆర్ సంబంధిత అంశాలు, టెండర్ ప్రక్రియ, పనులు చేపట్టే విధానంపై ఇటీవల వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిఎంఏ డాక్టర్ టి.కే శ్రీదేవి మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మహా నగరపాలక సంస్థ పరిధిలో నిర్మించే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం రూపొందించిన డీపీఆర్ కు సంబంధించి 15 రోజుల్లోగా టెండర్ ప్రక్రియను పూర్తి చేసి పనుల వేగవంతానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించి టెండర్ల ఆహ్వానానికి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు సిడిఎమ్ఏకు వివరించారు. ప్రాజెక్టుకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలియజేశారు. తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టును నాలుగు ప్యాకేజీలుగా, తొమ్మిది జోన్లు, పదమూడు సబ్‌జోన్లుగా విభజించి అమలు చేయనున్నారు. రాబోయే రెండు నుంచి మూడు సంవత్సరాలలోపు పనులు పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. నగర జనాభా భవిష్యత్తు వృద్ధిని దృష్టిలో పెట్టుకుని మొత్తం 2,739 కిలోమీటర్ల పొడవైన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నెట్‌వర్క్ నిర్మించనున్నారు. ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కు సంబంధించి రాజస్థాన్‌కు చెందిన ఎన్.కే. బిల్డ్ కాన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ జీడబ్ల్యూఎంసీ అధికారుల సహకారంతో డీపీఆర్ సిద్ధం చేసింది. 2027 నాటికి నగరంలోని 2,92,194 ఇళ్లకు సీవరేజీ కనెక్షన్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీని కోసం ప్రస్తుతం పనులను వేగవంతం చేస్తున్నారు.

## మళ్లీ పల్లి విత్తన లొల్లి



### వేరుశనగ విత్తన సరఫరాలో సర్కార్ వైఫల్యం

### నాగర్‌కర్నూల్ జిల్లాలో రైతుల పడిగాపులు

హైదరాబాద్, సెప్టెంబర్ 25: కాంగ్రెస్ పాలనలో రైతుల అగచాట్లు ఇప్పట్లో తప్పేలా కనిపించడం లేదు. తాజాగా పల్లి విత్తనాల కోసం పాలమూరు రైతులు పడిగాపులు పడుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొండనాగులలో రైతులు రోజంతా ఇలా బారులు తీరారు.

## నేడు ఇన్ సర్వీస్ టెట్ ఫలితాలు




హైదరాబాద్, సెప్టెంబర్ 25: 8, 9 తేదీల్లో నిర్వహించిన ఇన్ సర్వీస్ టెట్ ఫలితాలు శనివారం ఉదయం 11గంటలకు విడుదలకానున్నాయి. ఈ పరీక్షలకు దాదాపు 24వేల మందికిపైగా టీచర్లు హాజరైనట్టు అధికారు లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## నాని ది ప్యారడైజ్ సినిమాపై కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ .. రచ్చ!



హైదరాబాద్, సెప్టెంబర్ 25: నాని నటించిన ది ప్యారడైజ్ సినిమాపై ఇప్పుడు తెలంగాణలో ఆసక్తికర చర్చ జరుగుతోంది. సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా ఎలా ఉంది అన్న విషయాన్ని పక్కన పెడితే, ఈ చిత్రం ప్రస్తుతం అధికార కాంగ్రెస్ కు బీఆర్ఎస్ కు మధ్య పొలిటికల్ ఫైట్ కు కారణం అయ్యింది. . తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌తో రూపొందిన ఈ సినిమాలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను పోలిన పాత్ర ఉండటమే దీనికి కారణం. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సికింద్రాబాద్ ప్రాంతంలోని ఒక కమ్యూనిటీ గుర్తింపు పోరాటం నేపథ్యంలో ఎమ్మెల్యేగా కేసీఆర్ తరహా పాత్రను చిత్రీకరించారు. ఆ పాత్రకు ప్రియదర్శి జీవం పోశారు. ఈ చిత్రంలో సవారీ తెగ గుర్తింపు కోసం కృషి చేయడం, అస్థిత్వ పోరాటంలో ఆయుధాలు పట్టిన వారిని శాంతి మార్గంలో నడిపించడం, స్వర్గీయ ఎన్టీఆర్‌తో కలిసి పౌరసత్వం కోసం కృషి చేయడం వంటి అనేక సన్నివేశాలు పాజిటివ్‌గా కనిపించాయి. దీనితో బీఆర్ఎస్ కార్యకర్తలు, కేసీఆర్ అభిమానుల్లో జోష్ పెరిగింది. కేసీఆర్‌ను నిజమైన నాయకుడిగా, తెలంగాణ అస్తిత్వ చిహ్నంగా బ్రాండ్ చేసే ప్రయత్నాలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. రిలీజ్‌కు ముందు కాంగ్రెస్ శ్రేణుల్లో కొందరు ఈ సినిమాను తమకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నం చేశారు. నాని పోషించిన జడల్ పాత్రను రేవంత్ రెడ్డిగా, విలన్ శిఖంజ్ మాలిక్‌ను కేసీఆర్‌గా, అతని కొడుకు విక్రమ్ మాలిక్‌ను కేటీఆర్‌గా చూసి కామెంట్లు రాశారు. రేవంత్ రెడ్డి హీరోగా కేసీఆర్ తరహా విలన్‌ను మట్టి కరిపిస్తారని ఉత్సాహం సోషల్ మీడియాలో కనిపించింది. కాంగ్రెస్ ఈ సినిమా తమకు అనుకూలంగా ఉంటుంది అని భావిస్తే, కేసీఆర్ కు ఊహించని హైప్ ఇవ్వటంతో కాంగ్రెస్ శ్రేణులు లోలోపల మదనపడుతున్నారు. ప్రత్యేక ప్రీమియర్ షోలకు తెలంగాణ ప్రభుత్వం పోలీస్ అధికారులు అనుమతి ఇచ్చారు. రేవంత్ రెడ్డికి నాని సోషల్ మీడియా ద్వారా చేసిన రిక్వెస్ట్ నుండి ప్రస్తుతం కొనసాగుతున్న రచ్చ వరకు సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది.

# ఆగిపోయిన ఇళ్ల ప్రాజెక్టులకు ఐబీసీ బూస్ట్..

## హోమ్‌బయ్యర్లకు కొత్త ఆశలు..!!




దేశవ్యాప్తంగా నిలిచిపోయిన గృహ నిర్మాణ ప్రాజెక్టులు పూర్తి కాక, తాము దాచుకున్న జీవితకాల పొదుపును కోల్పోతామేమోనని ఆందోళన చెందుతున్న లక్షలాది మంది ఇళ్ల కొనుగోలుదారులకు దివాలా మరియు బ్యాంక్రప్టసీ కోడ్ (ఐబీసీ) ఒక ఆశాకిరణంగా మారుతోంది. నిధుల కొరతతో కుదేలైన భారీ గృహ నిర్మాణ ప్రాజెక్టులను ఆర్థికంగా పటిష్ఠమైన అగ్రశ్రేణి డెవలపర్లు స్వాధీనం చేసుకుంటుండటంతో, సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలు క్రమంగా ఊపందుకుంటున్నాయి. ఈ ప్రక్రియ ద్వారా వేలాది మంది మధ్యతరగతి కొనుగోలుదారులు త్వరలోనే తమ సొంతింటి కల సాకారం చేసుకోబోతున్నారు. పరిశ్రమల అంచనాల ప్రకారం, వివిధ నగరాల్లోని దాదాపు 553 రియల్ ఎస్టేట్ దివాలా కేసులతో సుమారు 2.5 లక్షల మంది గృహ కొనుగోలుదారులు ప్రత్యక్షంగా ముడిపడి ఉన్నారు. అందులో దాదాపు 1.4 లక్షల మంది కొనుగోలుదారులు ఐబీసీ ప్రక్రియ ద్వారా తమ ఇళ్ల స్వాధీనాన్ని పొందేందుకు అత్యంత చేరువగా వచ్చారు. ఇప్పటివరకు దాదాపు 17 శాతం కేసుల్లో పక్కా ప్రణాళికతో కూడిన పరిష్కార మార్గాలు లభించగా, మిగిలిన 221 కేసులకు సంబంధించి 1.1 లక్షల మంది కొనుగోలుదారులు న్యాయపరమైన నిర్ణయాల కోసం వేచి చూస్తున్నారు. పరిష్కార ప్రక్రియను మరింత వేగవంతం చేసి నిలిచిపోయిన ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడానికి ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఐబీబీఐ) ఇటీవల కొన్ని కీలక సంస్కరణలను ప్రతిపాదించింది. కేవలం ఒకే ప్రాజెక్టు ప్రాతిపదికన దివాలా చర్యలు చేపట్టడం, ఆయా ప్రాజెక్టుల నగదు ప్రవాహానికి రక్షణ కల్పించేలా ప్రత్యేక ఖాతా ఏర్పాట్లు చేయడం, క్లెయిమ్ ప్రక్రియను సరళతరం చేయడం వంటి ప్రతిపాదనలు ఇందులో ఉన్నాయి. ఈ మార్పుల ద్వారా రియల్ ఎస్టేట్ నియంత్రణ సంస్థ (రెరా) మరియు ఎన్‌సీఎల్టీల మెరుగైన సమన్వయం సాధ్యమవుతుంది. అయితే, కోర్టుల్లో జరిగే సుదీర్ఘ విచారణలు, పదేపదే దాఖలవుతున్న అప్పీల్ పిటిషన్ల వల్ల పరిష్కారాలు ఆలస్యమవుతున్నట్లు రియల్ ఎస్టేట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్టీ) అనుమతి లభించిన తర్వాత, క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించడానికి మధ్య ఉన్న అసమానతలు కూడా నిర్మాణ ఖర్చులను పెంచుతున్నాయి. ఏళ్ల క్రితం నిర్ణయించిన ధరలకే ఇళ్లను అప్పగించాల్సి రావడం వల్ల పెరిగిన కట్టడాల ధరలు మరియు ఆర్థిక వనరుల నిర్వహణ నూతన డెవలపర్లకు అదనపు సవాలుగా మారుతోంది. రంగంలోకి దిగిన అగ్రశ్రేణి డెవలపర్లు ఈ గృహ నిర్మాణ ప్రాజెక్టుల పునరుద్ధరణలో అదానీ రియాల్టీ, లోధా వంటి బలమైన ఆర్థిక వనరులు కలిగిన బడా నిర్మాణ సంస్థలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. ముంబైలోని బాంద్రాకుర్లా కాంప్లెక్స్ (బీకేసీ) ప్రాజెక్టు దీనికొక చక్కని నిదర్శనంగా మారింది. 2020 నుంచి చిక్కుల్లో పడిపోయిన టేక్ టెన్ బీకేసీ అనే లగ్జరీ గృహ నిర్మాణ ప్రాజెక్టును అదానీ రియాల్టీ ఎన్‌సీఎల్టీ ప్రక్రియ ద్వారా స్వాధీనం చేసుకుంది. ఈ ప్రాజెక్టు నిలిచిపోవడం వల్ల 176 అసలైన కుటుంబాలతో పాటు వందలాది మంది కొనుగోలుదారులు ఇబ్బందులు పడ్డారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును పూర్తి చేయడానికి అదానీ రియాల్టీ దాదాపు 1,000 కోట్ల రూపాయల పెట్టుబడికి పూచీకత్తు ఇచ్చింది. ఇందులో 400 కోట్ల రూపాయల తాజా మూలధనంతో పాటు, సుమారు 1,200 కోట్ల రూపాయల నిర్మాణ రుణాన్ని కూడా సమకూర్చింది. ఫలితంగా పనులు శరవేగంగా సాగి, ఇప్పటివరకు దాదాపు 903 మంది కొనుగోలుదారులకు తమ సొంత ఇళ్లను అందజేయడం విశేషం. ఇదే రీతిన ముంబైలోని భరత్ నగర్ మురికివాడల పునరావాస ప్రాజెక్టును కూడా ఈ సంస్థ విజయవంతంగా పునఃప్రారంభించడంతో దాదాపు వెయ్యి కుటుంబాలకు ఊరట లభించింది. జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) పరిధిలోనూ ఇలాంటి పునరుద్ధరణలు విజయవంతంగా జరిగాయి. గురుగ్రామ్‌లో నిలిచిపోయిన హిల్స్-77 ప్రాజెక్టు సకాలంలో పూర్తవడంతో 724 మంది సొంతింటి కల నెరవేరింది. అదేవిధంగా, సుమారు 1,250 కోట్ల రూపాయల విలువైన క్లెయిమ్‌లతో చిక్కుకుపోయిన సెంటర్ కోర్ట్ ప్రాజెక్టుకు కూడా ఎన్‌సీఎల్టీ పరిష్కారం లభించింది. అసలు డెవలపర్ వైఫల్యం చెందినప్పటికీ, కొత్త నిర్మాణ సంస్థ ద్వారా పనులు పూర్తయి ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ లభించడంతో 300 మందికి పైగా కొనుగోలుదారులు తమ ఇళ్లలోకి గృహప్రవేశం చేశారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాలతో పోలిస్తే రియల్ ఎస్టేట్ రంగంలో దివాలా పరిష్కార ప్రక్రియ కొంచెం నెమ్మదిగా సాగుతున్నట్లు ప్రముఖ సంస్థ సీబీఆర్ఈ ఇండియా ప్రతినిధి నిఖిల్ భాటియా పేర్కొన్నారు. ఇళ్ల కొనుగోలుదారులు, ఆర్థిక సంస్థలు మరియు భూభాగస్వాములతో కూడిన సంక్లిష్ట నిర్మాణ విధానాల వల్ల ఈ ఆలస్యం జరుగుతోందని అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ, మార్కెట్లో గృహాలకు ఉన్న స్థిరమైన డిమాండ్ మరియు మెరుగైన ధరల అనుకూలత కారణంగా నిలిచిపోయిన ఆస్తులు ఇప్పుడు లాభదాయకమైన ప్రాజెక్టులుగా మారుతున్నాయన్నారు. నైట్ ఫ్రాంక్ అంతర్జాతీయ ప్రతినిధి గులామ్ జియా ప్రకారం, దేశంలో జరుగుతున్న మొత్తం కార్పొరేట్ ఇన్సాల్వెన్సీ ప్రక్రియలలో దాదాపు 22 శాతం కేవలం రియల్ ఎస్టేట్ రంగానికి చెందినవే కావడం గమనార్హం. ఈ పరిష్కార ప్రణాళికలు సగటున 95 శాతం ఆస్తి విలువను తిరిగి రాబడుతున్నాయని ఆయన వెల్లడించారు. అదానీ, రిలయన్స్, జేఎస్‌డబ్ల్యూ, ప్రెస్టీజ్ వంటి దిగ్గజ సంస్థలు బీసీ మార్గాన్ని ఎంచుకుని నిలిచిపోయిన ప్రాజెక్టులను దక్కించుకోవడం వల్ల అటు పెట్టుబడులతో పాటు ఇటు నిర్మాణ నైపుణ్యం కూడా చేకూరుతోందని వివరించారు. కేవలం నివాస గృహాలే కాకుండా, వాణిజ్య సముదాయాల నిర్మాణ రంగానికి కూడా ఐబీసీ మార్గం పెద్ద వరంగా మారింది. ముంబైలోని ప్రతిష్ఠాత్మక హోటల్ హొరిజన్‌ను ఒబెరాయ్ రియాల్టీ కన్సార్టియం దక్కించుకోగా, వీ హోటల్స్ సంస్థను కూడా మేక్రోటెక్ డెవలపర్స్ ఈ ప్రక్రియ ద్వారా తిరిగి స్వాధీనం చేసుకున్నాయి. కోర్టు మెట్లు ఎక్కి ఏళ్ల తరబడి వేచి చూడటం కంటే పెద్ద డెవలపర్లు నష్టాల్లో ఉన్న ప్రాజెక్టులను ఆధీనంలోకి తీసుకుని నడపడం అత్యంత సమర్థవంతమైన మార్గమని నిపుణుల విశ్లేషణల ద్వారా స్పష్టమవుతోంది. దేశీయ రియల్ ఎస్టేట్ మార్కెట్లో ప్రస్తుతం నమ్మకాన్ని పునరుద్ధరించడానికి, కొనుగోలుదారులు తమ కష్టార్జితాన్ని దక్కించుకోవడానికి ఐబీసీ విధానం అత్యంత కీలకమైన సాధనంగా మారింది. సంస్కరణలను మరింత బలోపేతం చేసి, ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా గృహ నిర్మాణ రంగంలో సరికొత్త వృద్ధి రేటు నమోదు కానుంది. బలమైన ప్రణాళికలు మరియు సకాలంలో నిధుల లభ్యత లభించినప్పుడు మాత్రమే ఈ సంక్షోభం పూర్తిగా తొలగిపోయి కొనుగోలుదారులలో ధీమా రెట్టింపు అవుతుంది.

# మోదీతో వైరల్‌గా మారిన 'భజన్ క్లబ్బింగ్'..

## అభిజీత్ దిప్కే షాకింగ్ కామెంట్స్!



హైదరాబాద్, సెప్టెంబర్ 25: భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక నాయకుడు, ఆధ్యాత్మిక సిద్ధాంతకర్త పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ 110వ జయంతిని పురస్కరించుకుని ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయం సమీపంలో ఉన్న దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ పార్క్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'భజన్ క్లబ్బింగ్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్వయంగా చేతితో కంజీరా వాయిస్తూ, తాళాలు వేస్తూ యువతతో కలిసి ఆధ్యాత్మిక స్వరాల్లో మునిగిపోయారు. సాంప్రదాయ భక్తి గీతాలకు ఆధునిక కన్సర్ట్ హంగులు జోడించి నిర్వహిస్తున్న ఈ కొత్త ట్రెండ్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా సామాజిక, రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. అసలేంటి ఈ 'భజన్ క్లబ్బింగ్' ట్రెండ్? సాంప్రదాయ భజనలు, భక్తి గీతాలను ఆధునిక మ్యూజిక్ కన్సర్ట్ శైలిలో ప్రజల ముందుకు తీసుకెళ్లే విధానాన్నే 'భజన్ క్లబ్బింగ్' అంటారు. గుడులు, సాధారణ సత్సంగాలు, ఆధ్యాత్మిక సమావేశాలకే పరిమితమైన భజనలకు ఎలక్ట్రిక్ గిటార్లు, డ్రమ్స్, ఎలక్ట్రానిక్ సింథసైజర్ బీట్స్, రంగురంగుల స్టేజ్ లైటింగ్, భారీ సౌండ్ సిస్టమ్‌లను జోడించి ఈ ప్రదర్శనలను రూపొందిస్తారు. పాటల ప్రాచీన సాహిత్యం, భక్తిభావం ఏ మాత్రం మారకుండానే సంగీతంలో విపరీతమైన ఎనర్జీ నింపడం వల్ల ఇది ఆధునిక మ్యూజిక్ ఫెస్టివల్‌ను తలపిస్తుంది. ముఖ్యంగా మద్యం, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు ఏ మాత్రం తావులేకుండా, ఆరోగ్యకరమైన వాతావరణంలో యువత కలిసికట్టుగా భజనలు పాడుతూ, నాట్యం చేసేందుకు ఇది ఓ సామాజిక వేదికగా మారింది. యువతను ఆకర్షిస్తున్న నయా సంస్కృతి గత కొన్ని నెలలుగా ప్రధాన నగరాల్లో ఈ భజన్ క్లబ్బింగ్ కల్చర్ వేగంగా ప్రాచుర్యం పొందుతోంది. ముఖ్యంగా జెన్ దీ, నవతరం యువతరం పెద్ద సంఖ్యలో ఈ ఈవెంట్లకు తరలివస్తూ, డీజే హంగులతో మారిన భక్తి గీతాలకు అనుగుణంగా పాటలు పాడుతూ, ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతున్నారు. ఈ కొత్త ట్రెండ్‌పై తన 'మన్ కీ బాత్' ప్రసంగంలో స్పందించిన ప్రధాని మోదీ.. ఇది భక్తి, సంస్కృతి, ఆధ్యాత్మికత, ఆధునికతల అపూర్వ సమ్మేళనమని కొనియాడారు. సాంప్రదాయ పద్ధతుల నుంచి పక్కకు వెళ్లకుండానే యువతను తమ వైదిక, ఆధ్యాత్మిక మూలాల వైపు మళ్లించేందుకు ఈ ట్రెండ్ ఎంతగానో ఉపయోగపడుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. రాజకీయ విమర్శలు, ప్రయారిటీస్ వివాదం మరోవైపు ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొనడంపై తీవ్రస్థాయిలో రాజకీయ విమర్శలు వెల్లువెత్తాయి. కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే సోషల్ మీడియా వేదికగా ప్రధానిపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన మైనర్ బాలిక దారుణ గ్యాంగ్ రేప్ కేసుకు సంబంధించిన కథనాన్ని, ప్రధాని మోదీ భజన్ క్లబ్బింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్న వీడియోను ఒకే ఫ్రేమ్ లో జత చేస్తూ.. "ప్రయారిటీస్(ప్రాధాన్యతలు)" అంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు. రాజధాని నగరంలో శాంతిభద్రతలు, మహిళా భద్రత క్షీణిస్తున్న వేళ, సమస్యలను పక్కనపెట్టి ప్రధాని ఇలాంటి వినోదాత్మక ఈవెంట్లలో మునిగి తేలడం ఏంటని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి.

# కేంద్రానికి జగన్ బిగ్ షాక్



అమరావతి,సెప్టెంబర్ 25: కేంద్ర ఎన్నికల సంఘంలో తలెత్తిన విభేదాలు, ఎన్నికల కమిషనర్ల నియామకాల కమిటీలో మార్పుల కోసం కేంద్రం మూడేళ్ల క్రితం తెచ్చిన చట్టంపై సుప్రీంకోర్టు విచారణ వివాదాల నేపథ్యంలో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ (YS Jagan) సంచలన ట్వీట్ చేశారు. గతంలో పార్లమెంట్ లో ఈ చట్టానికి మద్దతిచ్చిన తాము, ఇప్పుడు మారిన పరిస్థితుల్లో సమీక్ష కోరుతున్నట్లు జగన్ తెలిపారు. ఈ కమిటీలో కేంద్రం మార్చిన విధంగా ప్రధాని-విపక్ష నేత-ప్రధాని నామినేట్ చేసిన మంత్రి కాకుండా గతంలో ఉన్నట్లుగానే ప్రధాని-విపక్ష నేత- సీజేఐ ఉండాలంటూ జగన్ తేల్చిచెప్పేశారు. ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగబద్ధమైన సంస్థలపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం నిలబడుతుందని, ఎన్నికల కమిషనర్లు కొందరు నిర్ణయాలు, ఓటర్ల జాబితాలు మరియు ECIN నిర్వహణపై పలు సందర్భాల్లో అభ్యంతరాలు వ్యక్తం చేశారన్న జాతీయ మీడియా కథనాలు ప్రజల్లో తీవ్రమైన ప్రశ్నలు సందేహాలకు దారితీశాయని జగన్ తెలిపారు. ఆరోపణలు-ప్రత్యారోపణలకు బదులుగా, ఓటర్ల జాబితాలో పేర్లను చేర్చడం, తొలగించడం లేదా పునరుద్ధరించడం వంటి అంశాల పై ఏయే అభ్యంతరాలు నమోదయ్యాయి, వాటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు, వ్యవస్థ ఎంత పారదర్శకంగా పనిచేసింది అనే విషయాలపై ప్రజలకు స్పష్టత అవసరమని తెలిపారు. ఈ అంశాలపై ప్రజలకు భరోసా కల్పించే చర్యలు చేపట్టాలన్నారు. అంతిమంగా, ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని మనం బలోపేతం చేయాలని, ప్రతి పౌరుడి ఓటు హక్కును రక్షించాలి మరియు ప్రజలు నిర్భయంగా ఆ హక్కును వినియోగించుకునేలా చేసే వ్యవస్థలను పటిష్టం చేయాలని కోరారు. ప్రజాస్వామ్యంలో పారదర్శకత ఉండటమే కాదు, అది ఉన్నట్లుగా ప్రజలకు కనిపించాలి కూడా అని జగన్ తెలిపారు. అప్పట్లో తాము మద్దతు ఇచ్చిన బిల్లును (ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకం, సర్వీస్ కండిషన్లు , పదవీకాలం చట్టం, 20 23) ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మళ్లీ సమీక్షించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం (అధికార పార్టీ) చొరవ తీసుకుని, ఈ భయాలను తొలగించి సరైన విధానాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిపక్ష నేత (LoP), భారత ప్రధాన న్యాయమూర్తి (CJI), ప్రధాన మంత్రి సభ్యులుగా ఉండే ముగ్గురు సభ్యుల కమిటీ ద్వారా ఎన్నికల కమిషనర్‌ను నియమించేలా ఈ బిల్లుకు సవరణ తీసుకురావాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థే పరీక్షాధికారిని నియమిస్తే, ఆ అధికారి ఎంత నిజాయితీపరుడైనప్పటికీ ఆరోపణలు వచ్చే అవకాశం ఉంటుంది, కాబట్టి ఆ ప్రక్రియను తటస్థమైన వారి ద్వారా నిర్వహించడం ఎప్పుడూ మంచిదన్నారు. ఈచర్యఎన్నికల సంఘంపై గౌరవాన్ని, విశ్వాసాన్ని ఖచ్చితంగా పునరుద్ధరిస్తుందన్నారు. ఇది చాలా ముఖ్యమైన విషయమని,ఎందుకంటే ఆంధ్రప్రదేశ్‌లో SIRప్రక్రియ సమయంలో అధికార పార్టీ తన అధికారాన్ని దుర్వినియోగం చేసిందని జగన్ గుర్తుచేశారు.అనేక సందర్భాల్లో తమ విజ్ఞప్తులను పట్టించుకోలేదని, స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో కూడా, డివిజన్ల పునర్విభజన తీరుపై ప్రతిపక్ష పార్టీగా తాము వ్యక్తం చేసిన అభ్యంతరాలను తోసిపుచ్చారని తెలిపారు. ఇటువంటి చర్యలు ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్నినిస్సందేహంగా బలహీనపరుస్తాయన్నారు.ప్రజాస్వామ్యంలో ఒక సంస్థ పనితీరుకు పారదర్శకత, జవాబుదారీ తనం నిజమైన కొలమానాలు, వాటిని కాపాడటం ఆ సంస్థ యొక్క ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు.

## జైశంకర్‌ను ప్రశ్నించిన పాక్ జర్నలిస్ట్..

**ఒక్క కామెంట్‌తో దిమ్మతిరిగే కౌంటర్!**



ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం 81వ సదస్సులో పాల్గొనేందుకు న్యూయార్క్ వచ్చిన భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్.. ఓ పాకిస్తానీ జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు ఇచ్చిన సమాధానం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మీడియా సమావేశంలో జైశంకర్ మాట్లాడుతుండగా.. సదరు పాకిస్తానీ జర్నలిస్ట్ అకస్మాత్తుగా కలగజేసుకుని అసభ్యకరమైన స్వరంతో ప్రసంగానికి అంతరాయం కలిగించే ప్రయత్నం చేశాడు. "మీ ప్రభుత్వం పాకిస్తాన్‌లో ఉగ్రవాదానికి, పరోక్ష ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం ఎప్పుడు ఆపుతుందో చెప్పగలరా?" అని ఆ జర్నలిస్ట్ ప్రశ్నించాడు. ఈ ఉద్దేశపూర్వక ప్రకటనను అత్యంత ప్రశాంతంగా విన్న విదేశాంగ మంత్రి, తనకే ప్రత్యేకమైన స్పందిస్తూ.. "ఓ ఉగ్రవాద దేశం నన్ను ఈ ప్రశ్న అడుగుతోంది" అని గట్టిగా సమాధానమిచ్చారు. ఆ తదనంతరం చిరునవ్వు చిందిస్తూ ఆయన అక్కడ నుంచి వెళ్లిపోగా.. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. అంతకు ముందు జైశంకర్ సముద్రయాన సిబ్బంది భద్రత, రక్షణ అంశంపై నిర్వహించిన సద స్సులో పాల్గొన్నారు. అంతర్జాతీయ జలాల్లో వాణిజ్య నౌకలు, సముద్ర కార్మికులపై జరుగుతున్న దాడులను ఏ పరిస్థితుల్లోనూ సమర్థించలేమని, ప్రాణ ఆస్తి నష్టానికి కారణమయ్యే ఈ హింస తక్షణమే ఆగాలని భారత్ తరపున స్పష్టం చేశారు. ప్రపంచ వాణిజ్య నౌకాదళంలో పనిచేస్తున్న దాదాపు 20 లక్షల మంది సముద్ర కార్మికులు కష్టతరమైన వాతావరణంలో పనిచేస్తున్నారని జైశంకర్ పేర్కొన్నారు. సముద్ర కార్మికులకు ప్రధాన వనరుగా ఉన్న భారత్.. అతిపెద్ద షిప్పింగ్ రిజిస్ట్రీ కలిగిన లైబీరియాతో కలిసి ఈ దిశగా ముందడుగు వేసిందని వెల్లడించారు. ఏర్పాటు చేసిన 'గ్రూప్ ఆఫ్ ఫ్రెండ్స్' మొదటి సమావేశానికి 25 దేశాలకు పైగా ప్రతినిధులు హాజరయ్యారని.. గతంలో బ్రిక్స్ సమావేశంలో కూడా ప్రధాని నరేంద్ర మోదీ నావికుల భద్రత అంశాన్ని ప్రస్తావించారని గుర్తు చేశారు.

# ఆ చర్యను యుద్ధంగానే పరిగణిస్తాం

## ఐరాస వేదికగా భారత్ ను డైరెక్ట్ గా హెచ్చరించిన పాకిస్తాన్ ప్రధాని

ఐక్యరాజ్యసమితి 81వ వార్షిక సర్వసభ్య సమావేశంలో పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ భారత్‌ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ వేదికపైకి తీసుకురావడంతో పాటు ఈ రెండు దేశాల మధ్య కుదిరిన సింధు జలాల ఒప్పందం అమలు విషయంలో భారత్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఆయన ప్రసంగం మొత్తం కూడా దాదాపుగా ఉద్రిక్తతలను మరింత పెంచేలా సాగిందనే అభిప్రాయాలు ఉన్నాయి. సింధు నదీ జలాల ఒప్పందాన్ని ప్రస్తావిస్తూ షెహబాజ్ షరీఫ్ భారత్‌కు ప్రత్యక్షంగా హెచ్చరికలు చేశారు. తమకు దక్కాల్సిన నదీ జలాల వాటాను అడ్డుకోవడం గానీ, దారి మళ్లించే ప్రయత్నం చేస్తే దానిని తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంటామని, యుద్ధంగానే భావిస్తామని ప్రకటించారు. ఈ విషయంలో భారత్ ఎటువంటి పొరపాటు చేయకూడదని అన్నారు. నీటి వనరుల పంపిణీ విషయంలో తమ దేశ ప్రయోజనాలను కాపాడుకుంటామని, ఇందులో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి వేదికగా కాశ్మీర్ అంశంపై పాక్ ప్రధాని తన పాత రాగాన్నే మళ్లీ అందుకున్నారు. కాశ్మీర్ ఎప్పటికీ పాకిస్తాన్‌కు అత్యంత కీలకమైన ప్రాంతమని అభివర్ణించారు. అక్కడి ప్రజల స్వీయ నియంత్రణ హక్కు లభించే వరకు తమ మద్దతు కొనసాగుతుందని తేల్చి చెప్పారు. కాశ్మీరీ ప్రజలకు దౌత్యపరంగా, రాజకీయంగా, నైతికంగా తమ దేశం నుంచి పూర్తి స్థాయిలో అండగా ఉంటామని షెహబాజ్ షరీఫ్ అంతర్జాతీయ ప్రతినిధుల సమక్షంలో స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి వేదికగా కాశ్మీర్ అంశంపై పాక్ ప్రధాని తన పాత రాగాన్నే మళ్లీ అందుకున్నారు. కాశ్మీర్ ఎప్పటికీ పాకిస్తాన్‌కు అత్యంత కీలకమైన ప్రాంతమని అభివర్ణించారు. అక్కడి ప్రజల స్వీయ నియంత్రణ హక్కు లభించే వరకు తమ మద్దతు కొనసాగుతుందని తేల్చి చెప్పారు. కాశ్మీరీ ప్రజలకు దౌత్యపరంగా, రాజకీయంగా, నైతికంగా తమ దేశం నుంచి పూర్తి స్థాయిలో అండగా ఉంటామని షెహబాజ్ షరీఫ్ అంతర్జాతీయ ప్రతినిధుల సమక్షంలో స్పష్టం చేశారు. భారత్ నుండి ఎదురైన సైనిక సవాళ్లను ఎదుర్కొనడానికి ఐక్యరాజ్యసమితి ఛార్టర్ ప్రకారం తమకు లభించిన ఆత్మరక్షణ హక్కును వినియోగించుకున్నట్లు షరీఫ్ పేర్కొన్నారు. తమ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ నాయకత్వంలో తమ సైన్యం శత్రువులకు గట్టి బుద్ధి చెప్పిందని వ్యాఖ్యానించారు. అదే సమయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చొరవ తీసుకోకుంటే దక్షిణాసియాలో అణు యుద్ధ ముప్పు సంభవించేదని, ఆయన జోక్యం వల్లే కోట్లాది మంది ప్రాణాలు నిలిచాయని వాదించారు. యుద్ధం కంటే శాంతి మార్గంలో సాగే చర్చల ద్వారానే ప్రపంచంలో తలెత్తే సమస్యలకు శాంతియుత పరిష్కారం లభిస్తుందని షెహబాజ్ షరీఫ్ హితవు పలికారు. హింస కంటే సహకారం, ఘర్షణల కంటే సంప్రదింపులే తమ ప్రాధాన్యతని చెబుతూనే.. ఆయన ప్రసంగం మొత్తం కూడా భారత్‌పై ఆరోపణలతోనే సాగడం ప్రాధాన్యతను సంతరించుకుంది. పశ్చిమాసియా సంక్షోభం, పాలస్తీనాలో మానవత సహాయం వంటి అంతర్జాతీయ సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందని కూడా ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పుల ప్రభావం, అభివృద్ధి చెందుతున్న దేశాలపై పెరుగుతున్న అప్పులు, ఆఫ్ఘనిస్తాన్ నుంచి వ్యాపిస్తున్న ఉగ్రవాద ముప్పును గురించి కూడా ప్రస్తావించారాయన. ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలను తగ్గించడానికి, చర్చలను ప్రోత్సహించడానికి బలమైన అంతర్జాతీయ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ పొరుగు దేశమైన భారత్‌తో శాంతియుత సంబంధాల కంటే వివాదాలనే హైలైట్ చేయడం ఆయన ప్రసంగంలో ప్రస్ఫుటంగా కనిపించింది. పాక్ ప్రధాని చేసిన ఈ వివాదాస్పద వ్యాఖ్యలపై భారత దౌత్య వర్గాలు తీవ్రంగా స్పందించే అవకాశం ఉంది. జమ్మూ కశ్మీర్ ఎప్పటికీ భారతదేశంలో ఒక అవిభాజ్యమైన అంతర్భాగమని, దాని అంతర్గత విషయాల్లో ఏ దేశం జోక్యం చేసుకోలేదని భారత్ ఎన్నోసార్లు స్పష్టం చేసింది. పాకిస్తాన్ జరిపే ఉగ్రవాద కార్యకలాపాలు పూర్తిగా ఆగినప్పుడే ద్వైపాక్షిక చర్చలు సాధ్యమవుతాయని భారత్ మొదటి నుండి కఠిన వైఖరిని అవలంబిస్తోంది. ఈ నేపథ్యంలో షరీఫ్ వ్యాఖ్యలు ఇరు దేశాల సంబంధాలను మరింత దెబ్బతీసేలా ఉన్నాయి.

# ఒకే కాంగ్రెస్ పార్టీ... రెండు ర్యాలీలు.




**-సీఎం సభకు ముందు కాంగ్రెస్‌లో వేడి..**
**-గంభీరావుపేట కాంగ్రెసులో ఎవరి దారి వారిదే..**

బలగం టీవీ,గంభీరావుపేట:

రాజన్న సిరిసిల్ల జిల్లా రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ అంతర్గత పరిణామాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సెప్టెంబర్ 30న సిరిసిల్లలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు సన్నాహాలు చేస్తున్న వేళ.. గంభీరావుపేట మండలంలో పార్టీకి చెందిన నాయకులు వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహించడం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది.గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా తిరుపతిని పార్టీ అధిష్టానం నియమించిన తర్వాత నూతన కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అయితే మాజీ మండల అధ్యక్షుడు హమీద్ వర్గం ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో ఇరువర్గాల మధ్య సమన్వయంపై స్థానికంగా చర్చ జరుగుతోంది. ఒకే పార్టీకి చెందిన నాయకులు వేర్వేరుగా ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహించడం పార్టీ అంతర్గత పరిస్థితులను తెరపైకి తెస్తోంది.

ఇటీవల గంభీరావుపేట ప్యాక్స్ చైర్మన్‌గా వేశాల వెంకట్ నియమితులైన సందర్భంగా నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నూతన మండల అధ్యక్షుడు తిరుపతి, ఆయన కార్యవర్గం హాజరుకాకపోవడం కూడా చర్చకు కారణమైంది. మరోవైపు మాజీ మండల అధ్యక్షుడు హమీద్, పర్శ హన్మాండ్లు, వేశాల వెంకట్ తదితరులు కలిసి కార్యక్రమం నిర్వహించడం ఇరువర్గాల మధ్య ఉన్న దూరంపై రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది.

సిరిసిల్లకు యంగ్ ఇండియా తెలంగాణ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కావడాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో

నూతన మండల అధ్యక్షుడు తిరుపతి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అభినందన ర్యాలీ నిర్వహించారు. కేజీ టు పీజీ నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది.ఈ ర్యాలీ అనంతరం మాజీ మండల అధ్యక్షుడు హమీద్, పర్శ హన్మాండ్లు, గంభీరావుపేట ప్యాక్స్ చైర్మన్ వేశాల వెంకట్ ఆధ్వర్యంలో మరో కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఒకే అంశాన్ని పురస్కరించుకుని ఒకే రోజు రెండు వేర్వేరు ర్యాలీలు నిర్వహించడం గంభీరావుపేట కాంగ్రెస్‌లో నెలకొన్న పరిస్థితులపై ఆసక్తికర చర్చకు దారితీసింది.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సెప్టెంబర్ 30న సిరిసిల్లలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ నేపథ్యంలో కాంగ్రెస్ జిల్లా నాయకత్వం గ్రామస్థాయి నుంచి జన సమీకరణ, సభ విజయవంతానికి సన్నాహాలను ముమ్మరం చేసింది. ఈ సమయంలో మండల స్థాయిలో పార్టీ నాయకుల మధ్య సమన్వయం కీలకంగా మారింది.

గంభీరావుపేటలో వరుసగా చోటుచేసుకుంటున్న ఈ వేర్వేరు కార్యక్రమాలు కేవలం స్థానికంగా నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమాలుగానే చూడాలా, లేక నాయకుల మధ్య ఉన్న రాజకీయ విభేదాలకు సంకేతాలా, అనే చర్చ స్థానికంగా మొదలైంది. సీఎం సభకు ముందు గంభీరావుపేట కాంగ్రెస్‌లో చోటుచేసుకుంటున్న పరిణామాలు పార్టీ శ్రేణుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఇరువర్గాల నాయకులు ఏ విధంగా ముందుకు సాగుతారన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



# సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:

ఈ నెల 30వ తేదీన బుధవారం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు రాజన్న సిరిసిల్ల జిల్లాకు రానున్నారని, పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఈ నెల 30వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి రాక నేపథ్యంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, అలాగే సిరిసిల్ల రగుడు బై పాస్ రోడ్ వద్ద ఉన్న మైదానంలో పబ్లిక్ మీటింగ్ నిర్వహించను న్నారని తెలిపారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు ట్రాఫిక్, బందోబస్తు, భద్రతా చర్యలు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. ఈ

సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించిన పోలీసులకు, సెస్ సిబ్బందికి ఘన సన్మానం



బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ పరిధిలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగియడంతో పోలీస్ అధికారులు, సెస్ సిబ్బందిని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, నిమజ్జన శోభాయాత్రను క్రమబద్ధంగా నిర్వహించడంలో పోలీసులు కీలకంగా వ్యవహరించారు. ముఖ్యంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట ఎస్సై రమేష్ గౌడ్, పోలీస్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూ భక్తులకు, ప్రజలకు భద్రత కల్పించారు.

నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా పూర్తయ్యేలా పోలీసుల సూచనలు, నిబంధనలను ప్రజలు పాటించేలా అవగాహన కల్పించడంతో పాటు, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించారు. పోలీసుల సమన్వయంతో గణేష్ ఉత్సవాలు సజావుగా ముగియడం పట్ల గ్రామపంచాయతీ ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎలగందుల నరసింహులు, పాలకవర్గ సభ్యుల సమక్షంలో ఎస్సై రమేష్ గౌడ్, కానిస్టేబుళ్లు సతీష్, చందు, సెస్ సిబ్బంది లక్ష్మీరాజం, వెంకటేష్, దాసులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. నిమజ్జన కార్యక్రమాల విజయవంతానికి సహకరించిన పోలీస్ శాఖ, సెస్ సిబ్బందికి గ్రామపంచాయతీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీలు, పోలీస్ శాఖ, గ్రామపంచాయతీ, సెస్ సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్లే తొమ్మిది రోజుల ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజా కార్యక్రమాలు శాంతియుతంగా జరిగేలా అన్ని వర్గాలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, గణేష్ నిమజ్జన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,



# రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల పరిశీలన

బలగం టీవీ,వేములవాడ:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు.వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆర్ అండ్ బీ, ఆలయ అధికారులతో కలిసి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి.. ఇప్పటి వరకు పూర్తి చేసిన పనులపై ఆరా తీశారు. పనులు వేగంగా పూర్తి చేసేందుకు కావలసిన సిబ్బందిని నియమించి పూర్తి చేయించాలని సూచించారు. పరిశీలనలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ఈఈ ఆర్ అండ్ బీ భీమ్లా నాయక్, ఆలయ ఈఈ రాజేష్, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా అనంతారం–రహీంఖాన్‌పేట్ రహదారి

**-ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని మోడల్ స్కూల్‌కు వెళ్తున్న విద్యార్థులు.. పట్టించుకోని అధికారులు**



బలగం టీవీ, ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మండలంలోని అనంతారం–రహీంఖాన్‌పేట్ గ్రామాల మధ్య రహదారి అధ్వానంగా మారింది. రహదారిపై అడుగడుగునా గుంతలు ఏర్పడటంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రహీంఖాన్‌పేట్‌లోని మోడల్ స్కూల్‌కు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రతిరోజూ రాకపోకలు సాగించే విద్యార్థులకు ఈ రహదారి ప్రయాణం ప్రమాదకరంగా మారింది.

రహదారిపై ఏర్పడిన గుంతలు సుమారు అరగజం లోతు ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులను తీసుకెళ్లే ఆటో డ్రైవర్లు గుంతలను తప్పించుకుంటూ అతి జాగ్రత్తగా వాహనాలు నడపాల్సి వస్తోంది. ఏమాత్రం అదుపు తప్పినా ఆటోలు బోల్తాపడి విద్యార్థుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రతిరోజూ చిన్నారులు ఈ రహదారిపై ప్రయాణిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే పరిస్థితి రాకముందే రహదారికి మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు కోరుతున్నారు.

విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అనంతారం–రహీంఖాన్‌పేట్ రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, గుంతలను పూడ్చి రాకపోకలకు అనుకూలంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# స్వచ్ఛత హి సేవ 2026లో భాగంగా గిద్ద చెరువు శుభ్రత

బలగం టీవీ, ఎల్లారెడ్డి పేట

స్వచ్ఛత హి సేవ 2026 కార్యక్రమంలో భాగంగా వినాయక నిమజ్జన స్థలమైన గిద్ద చెరువులో శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. నిమజ్జనం అనంతరం చెరువు పరిసరాల్లో ఉన్న ప్లాస్టిక్ పూలు, ప్లాస్టిక్ వస్తువులను వేర్వేరుగా సేకరించి, కంపోస్టింగ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలగందుల నరసింహులు, ఉప సర్పంచ్ బంధారపు బాల్ రెడ్డి, ఈఓ కృష్ణ, వార్డు సభ్యులు అంగూరి ప్రవీణ్ కుమార్, అంతర్పుల గోపాల్ తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి సరైన విధంగా నిర్వహించడం ద్వారా స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

# బైండ్ల కులవృత్తిదారులకు పెన్షన్లు ఇవ్వాలి



**-సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గొట్టే రామస్వామి ఏకగ్రీవ ఎన్నిక**

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట

గ్రామ దేవతల పూజారులుగా కులవృత్తిని కొనసాగిస్తున్న బైండ్ల కులవృత్తిదారులకు ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేయాలని బైండ్ల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఎల్లారెడ్డిపేటలోని శ్రీ రేణుకామాత నూతన ఆలయంలో శుక్రవారం ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట మండలాల బైండ్ల కులవృత్తిదారులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

సంఘం అధ్యక్షుడిగా గొట్టే రామస్వామి (వెంకటాపూర్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా సుధామల్ల సుదర్శన్, కార్యదర్శిగా బత్తుల యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా సుధామల్ల జలంధర్, కోశాధికారిగా గొట్టే మహేందర్, రచయితగా గొట్టే నాగార్జున, ముఖ్య సలహాదారుగా సుధామల్ల విజయ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సంఘం భవన నిర్మాణానికి రెండు ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించి నిధులు మంజూరు చేయాలని కోరారు. బైండ్ల కులవృత్తిదారులకు ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు కులవృత్తికి అవసరమైన పనిముట్లను ఉచితంగా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# క్రీడల్లో సత్తా చాటిన ఎల్లారెడ్డిపేట ఏకలవ్య పాఠశాల విద్యార్థులు

**పలు విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు**

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట

ఉట్నూర్‌లో ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించిన ఏకలవ్య పాఠశాలల సమూహ స్థాయి క్రీడా పోటీల్లో ఎల్లారెడ్డిపేట ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. యోగా, పరుగు పందేలు, ఖోఖో, బాస్కెట్‌బాల్, బల్లపై బంతి ఆట తదితర క్రీడాంశాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి సత్తా చాటారు.యోగా విభాగంలో వర్షిత, నీరజ, జి. దివాకర్, బి. నివిశేఖ్, భరుప్రియలు వివిధ క్రీడాంశాల్లో ప్రథమ స్థానాలు సాధించారు. పరుగు పందేల విభాగంలో బి. శిరీష రెండు క్రీడాంశాల్లో ప్రథమ స్థానం సాధించగా, ఈ. చంద్రశేఖర్ మూడడుగుల గెంతులో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. బల్లపై బంతి ఆటలో ఎం. తరుణ్‌కుమార్ సీనియర్ విభాగం వ్యక్తిగత పోటీలో ప్రథమ స్థానం సాధించారు.ద్వితీయ స్థానాల్లో పరుగు పందేలు, బల్లపై బంతి ఆట, ఖోఖో, బాస్కెట్‌బాల్ విభాగాల్లో పలువురు విద్యార్థులు నిలిచారు. తృతీయ స్థానాల్లో ఈ. చంద్రశేఖర్, కె. అనిల్, ఎల్. నందేశ్వర్ ప్రతిభ కనబరిచారు.క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు పేరు తీసుకువచ్చిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, శిక్షకులు అభినందించారు. విద్యార్థులు క్రీడల్లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.



# రామాజీపేట పాఠశాల విద్యార్థులకు ఉచిత యూనిఫామ్స్...



బలగం టీవీ, రామాజీపేట:

"ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న" అనే నానుడిని నిజం చేస్తూ రామాజీపేట గ్రామపంచాయతీ పాలకవర్గం సేవా కార్యక్రమం చేపట్టింది. శుక్రవారం (సెప్టెంబర్ 25) యూపీఎస్ రామాజీపేట పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉచిత యూనిఫామ్ డ్రెస్‌లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సుధాకర్ శర్మ మాట్లాడుతూ.. విద్యార్థులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం ముందుకు రావడం అభినందనీయమన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామపంచాయతీ పాలకవర్గం అందిస్తున్న సహకారాన్ని కొనియాడారు.

గ్రామ సర్పంచ్ చొప్పరి భూమయ్య మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. ఉప సర్పంచ్ బసవరాజు జనార్ధన్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

వార్డు సభ్యుడు ఆంజనేయులు మాట్లాడుతూ ఈ ఏడాది పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడం సంతోషకరమన్నారు. పాఠశాలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మరో వార్డు సభ్యురాలు అశ్రుత మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉండటంతో పాటు ఉపాధ్యాయులు చక్కగా బోధిస్తున్నారని అభినందించారు.

ఈ కార్యక్రమంలో మండల స్థాయిలో ఉత్తమ గణిత ఉపాధ్యాయుడిగా ఎంపికైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సుధాకర్ శర్మను గ్రామపంచాయతీ పాలకవర్గం ఘనంగా సన్మానించింది.

అదేవిధంగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులను పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రవి, సాగర్, మౌనిక, లలిత, అలేఖ్య, గ్రామ సెక్రటరీ సందీప్, ఉపాధ్యాయులు సంపత్, నిర్మల, ఊర్మిళ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ రాజరాజేశ్వర జలాశయంకు పెరిగిన వరద

### 6 గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల

బలగం టీవీ, బోయినిపల్లి;

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మానువాడ వద్దగల శ్రీ రాజరాజేశ్వర జలాశయం (మిడ్ మానేరు) నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. రిజర్వాయర్ వివరాలు ఇలా ఉన్నాయి.పూర్తి నీటిమట్టం 318 మీటర్లకు గాను ప్రస్తుతం 316.80 మీటర్లకు చేరింది. పూర్తి సామర్థ్యం 27.55 టీఎంసీలకు గాను ప్రస్తుతం 24.52 టీఎంసీల నిల్వ ఉంది.రిజర్వాయర్ దాదాపు 89% నిండింది.ఇన్ ఫ్లో 11,750 క్యూసెక్కులు వస్తోంది.

9,450 క్యూసెక్కులు, మానేరు, మూలవాగు, ఎఫ్ ఎఫ్ సి కాల్వల ద్వారా 2,300 క్యూసెక్కులు వరద వస్తోంది. ఎస్సారెస్పీ నుండి వరద లేదు.ఔట్ ఫ్లో 8,170 క్యూసెక్కులు. స్పిల్ వే ద్వారా 8,000 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. 4 గేట్లు (12,13,15,16) 0.55 మీటర్లు, మరో 2 గేట్లు (11,17) 0.60 మీటర్ల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. మానువాడ పరిసర రైతులు,మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్ అధికారులు హెచ్చరించారు.

## మిడ్ మానేరు నిర్వాసితులకు వెంటనే న్యాయం చేయాలి..

### -సీఎం సిరిసిల్ల పర్యటనకు ముందే శ్వేతపత్రం విడుదల చేయాలి..

### - డాక్టర్ చెన్నమనేని వికాస్‌రావు



బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డాక్టర్ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చెన్నమనేని వికాస్‌రావు డిమాండ్ చేశారు. వేములవాడ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వికాస్ రావు మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఇళ్లు, భూములు కోల్పోయిన ముంపు గ్రామాల ప్రజల సమస్యలు ఏళ్లుగా కొనసాగుతున్నాయని, వారికి తగిన పరిహారం, పునరావాసం, ఉపాధి అవకాశాలు కల్పించడంలో గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు .మిడ్ మానేరు ప్రాజెక్టు వల్ల 10,683 కుటుంబాలు నిర్వాసితులయ్యాయని పేర్కొన్నారు. వీరిలో ఇప్పటివరకు 5,987 కుటుంబాలు ఇళ్లు నిర్మించుకున్నాయని, మిగిలిన 4,696 కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. 4,696 ఇళ్ల కోసం ప్రభుత్వం రూ.230 కోట్లు కేటాయించినట్లు గతంలో వార్తలు వెలువడ్డాయని,అయితే ప్రస్తుతం కేవలం 2,889 కుటుంబాలకు మాత్రమే ఇళ్లు మంజూరైనట్లు కథనాలు వస్తున్నాయని, మిగిలిన కుటుంబాల పరిస్థితిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్లు నిర్మించుకునేందుకు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్న కొందరు నిర్వాసితులు ఉపాధి లేక అప్పులు తీర్చలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నీలోజిపల్లి వంటి గ్రామాల్లో ఇళ్లకు తాళాలు వేసే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయ భూములు కోల్పోయిన నిర్వాసితుల్లో సుమారు 15 శాతం మందికి ఇంకా పరిహారం అందాల్సి ఉందని తెలిపారు. ప్రాజెక్టు కోసం సర్వస్వం కోల్పోయిన కుటుంబాలకు కేవలం ఇళ్లు నిర్మించడం మాత్రమే కాకుండా, స్థిరమైన ఉపాధి కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ముంపు గ్రామాల పరిధిలో పరిశ్రమలు, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలు ఏర్పాటు చేయడంతో పాటు యువతకు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సెప్టెంబర్ 30న సిరిసిల్ల పర్యటనకు వచ్చేలోపే మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వం సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎంతమంది కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేశారు, ఎంతమేర రుణాలు అందాయి, ఎంత పరిహారం చెల్లించారు, ఇంకా ఎంతమందికి పరిహారం బకాయిగా ఉందనే వివరాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు.నిర్వాసితుల సమస్యలను ఇకపై కూడా నిర్లక్ష్యం చేస్తే రాబోయే రోజుల్లో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## సిరిసిల్ల సభను విజయవంతం చేయాలి



### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

బలగం టీవీ, వేములవాడ :

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్న భారీ సభ, ర్యాలీని విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

శుక్రవారం వేములవాడ పట్టణంలో వేములవాడ అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమావేశం నిర్వహించినారు.ఈ సందర్భంగా అది శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల వారీగా బాధ్యతలు తీసుకున్న నాయకులు తాము ఇచ్చిన మాటకు కట్టుబడి జన సమీకరణ చేపట్టాలని, నిర్ణయించిన సంఖ్యకు అదనంగా మరో పది మంది వచ్చేలా చూడాలని సూచించారు. జన సమీకరణపై మండల, జిల్లా కమిటీలతో పాటు రాష్ట్ర కమిటీ కూడా సమీక్షించే అవకాశం ఉందని తెలిపారు..

సిరిసిల్లలో జరగనున్న సీఎం రేవంత్‌రెడ్డి భారీ సభ, ర్యాలీని విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకోవాలని, తాము ఇచ్చిన మాట ప్రకారం పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించాలని పిలుపునిచ్చారు. సభను విజయవంతం చేయడానికి అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు..

## గొల్లపల్లిలో ఘనంగా వినాయక నిమజ్జనం

### భక్తిశ్రద్ధల మధ్య శోభాయాత్ర.. ప్రత్యేక పూజలు చేసిన డీఎస్పీ నాగేంద్ర చారి దంపతులు.

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో వినాయక నిమజ్జన వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిమజ్జన శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు.

గ్రామ పురోహితులు, తిమ్మాపూర్ ప్యాక్స్ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి శర్మ, వీర శివాజీ యూత్ సభ్యుల ఆహ్వానం మేరకు సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్ర చారి దంపతులు నిమజ్జన కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం యూత్ సభ్యులతో కలిసి నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డీఎస్పీ నాగేంద్ర చారి మాట్లాడుతూ వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు. నీటి ప్రదేశాల వద్ద ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ తీగలు, ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలని తెలిపారు. పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

నిమజ్జన శోభాయాత్రలో సీఐ ఓ. వెంకటేష్, ఎస్సై ఎన్. రమేష్ పాల్గొని భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించామని సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు జబ్బర్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది, వీర శివాజీ యూత్ సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## అమెరికా-చైనా సంబంధాల్లో కొత్త అధ్యాయం!

### వ్యూహాత్మక స్థిరత్వం, శ్రేయస్సే లక్ష్యంగా డోనాల్డ్ ట్రంప్ - షీ జిన్‌పింగ్ కీలక భేటీ!

### స్నేహ బంధాన్ని బలోపేతం చేసుకోవాలని పిలుపు; జిన్‌పింగ్‌కు జాతీయ చిహ్నమైన 'బాల్డ్ ఈగల్' విగ్రహాన్ని బహుమతిగా ఇచ్చిన ట్రంప్

బలగం టీవీ, వాషింగ్టన్

అమెరికా పర్యటనలో ఉన్న చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అగ్రరాజ్యంతో తమ దేశ సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య మైత్రిని మరింత బలపరచుకోవాలని పిలుపునిచ్చిన ఆయన, తమ పర్యటన ద్వైపాక్షిక సంబంధాల్లో ఒక నూతన శకాన్ని ప్రారంభించిందని పేర్కొన్నారు. వైట్‌హౌస్‌లో తనకు, తన సతీమణి పెంగ్ లియువాన్‌కు ఘన ఆతిథ్యం ఇచ్చిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ప్రథమ మహిళ మెలానియా ట్రంప్‌లకు జిన్‌పింగ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**జిన్‌పింగ్ కీలక వ్యాఖ్యలు:**

ట్రంప్‌తో జరిగిన చర్చలు ఎంతో నిజాయితీగా, లోతుగా సాగాయని షీ జిన్‌పింగ్ వెల్లడించారు. వ్యూహాత్మక స్థిరత్వం ఆధారంగా నిర్మాణాత్మక సంబంధాలను నిర్మించుకోవడానికి ఇద్దరు నాయకులం ఉమ్మడి అవగాహనకు వచ్చామన్నారు. "చైనా-అమెరికా స్నేహమనే అందమైన పూలను కలిసి పెంచుదాం. వ్యూహాత్మక మార్గదర్శకత్వంతో ఇరు దేశాల ప్రజల భవిష్యత్తు కోసం కలిసి ముందుకు సాగుదాం" అని వ్యాఖ్యానించారు.

**అభిప్రాయభేదాలున్నా బంధం శాశ్వతం: ట్రంప్**

మరోవైపు, ఇరు దేశాల వ్యవస్థలు వేర్వేరైనా అమెరికా-చైనా ప్రజల మధ్య ఉండే బంధాలు శాశ్వతమని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. జిన్‌పింగ్ పర్యటన తమ సంబంధాలను మరింత బలోపేతం



చేసిందని, భవిష్యత్ తరాల శ్రేయస్సు, భద్రతే ధ్యేయంగా పనిచేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్ ప్రతినిధి బృందానికి వైట్‌హౌస్‌లో విందు ఇచ్చారు.

**ప్రత్యేక కానుక:**

విందు కార్యక్రమంలో భాగంగా షీ జిన్‌పింగ్‌కు ట్రంప్ ఒక అరుదైన బహుమతిని అందించారు. అమెరికా స్వేచ్ఛ, స్ఫూర్తికి చిహ్నమైన 3 అడుగుల ఎత్తు ఉన్న జాతీయ "బాల్డ్ ఈగల్" (Eagle) విగ్రహాన్ని జిన్‌పింగ్‌కు ప్రత్యేకంగా కానుకగా ఇచ్చి గౌరవించారు.

## యెమెన్‌లో మళ్లీ అంతర్యుద్ధం.. కుప్పకూలుతున్న వైద్య వ్యవస్థ

### ఆస్పత్రులకు భారీగా క్షతగాత్రులు.. మందులు, వైద్య సిబ్బంది కొరత

బలగం టీవీ, హైదరాబాద్

యెమెన్‌లో అంతర్యుద్ధం మళ్లీ తీవ్రరూపం దాల్చడంతో ఆ దేశ వైద్య వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. ఇరాన్ మద్దతున్న హౌతీలు ప్రభుత్వ దళాలపై దాడులు ఉధృతం చేయడంతో వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఇప్పటికే బలహీనంగా ఉన్న ఆస్పత్రులకు పెద్ద సంఖ్యలో క్షతగాత్రులు తరలిరావడంతో పడకలు, మందులు, వైద్య సిబ్బంది కొరత ఏర్పడింది.

క్షతగాత్రులకే ప్రాధాన్యం

పోరాట ప్రాంతాలకు సమీపంలోని పలు ఆస్పత్రులు గాయపడిన వారికి చికిత్స అందించేందుకు ప్రసూతి, ఇతర అత్యవసర సేవలను తగ్గించాల్సి వస్తోంది. కొన్ని ఆస్పత్రుల్లో ప్రసూతి వార్డులను అత్యవసర చికిత్స కేంద్రాలుగా మార్చారు. సుమారు 2 వేల మంది గర్భిణులు పోరాట ప్రాంతాల నుంచి తరలివెళ్తున్నారని, వారిలో 200 మందికిపైగా త్వరలో ప్రసవించే అవకాశం ఉందని ఐక్యరాజ్యసమితి జనాభా నిధి తెలిపింది.

1.30 లక్షల మందికి పైగా నిరాశ్రయులు

హౌతీల దాడులతో 1.30 లక్షల మందికిపైగా ప్రజలు ఇళ్లను విడిచి వెళ్లినట్లు సమాచారం. ప్రధాన రహదారులు మూసుకుపోవడంతో మందులు, ఇంధనం తరలించడం కూడా కష్టంగా మారింది. తైజ్





ప్రావిన్స్‌లోని 17 ఆస్పత్రుల్లో మూడు ప్రభుత్వ నియంత్రణలో లేవని అధికారులు తెలిపారు. అక్కడ వందలాది మంది క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నారు.

చిన్నారులకు పడకలు కరువు

తైజ్‌లోని ప్రసూతి, చిన్నారుల ఆస్పత్రుల్లో ఇంక్యుబేటర్లు పూర్తిగా నిండిపోయాయి. అత్యవసర విభాగాల్లో ఇద్దరు, ముగ్గురు చిన్నారులను ఒకే పడకపై ఉంచి చికిత్స అందించాల్సిన పరిస్థితి నెలకొంది. అడెన్‌లోని ఆస్పత్రుల్లోనూ వందలాది మంది క్షతగాత్రులకు చికిత్స అందుతోంది. వైద్య సిబ్బంది కొరతతోపాటు ఆక్సిజన్, మత్తుమందులు, శస్త్రచికిత్సకు అవసరమైన సామగ్రి కూడా తగ్గిపోతున్నాయి.

యెమెన్‌లోని పలు ప్రాంతాలకు చేరుకోవడం కష్టంగా మారిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ పరిస్థితి కొనసాగితే కొన్ని ఆస్పత్రులను పూర్తిగా మూసివేయాల్సి రావచ్చని తైజ్ ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరించారు.



## రష్యా పార్లమెంటరీ ఎన్నికల్లో పుతిన్ పార్టీ ఘన విజయం

### 450 స్థానాలకు గాను 349 సీట్లు కైవసం.. 58 శాతం ఓట్లు

బలగం టీవీ, హైదరాబాద్

రష్యా పార్లమెంటరీ ఎన్నికల్లో అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు చెందిన 'యునైటెడ్ రష్యా' పార్టీ ఘన విజయం సాధించింది. మూడు రోజులపాటు జరిగిన ఎన్నికల తుది ఫలితాలను కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం ప్రకటించింది. మొత్తం 450 స్థానాలకు గాను యునైటెడ్ రష్యా 349 సీట్లు గెలుచుకుంది. ఆ పార్టీకి 58 శాతం ఓట్లు పోలయ్యాయి.

రికార్డు స్థాయిలో పోలింగ్

11 కోట్లకుపైగా ఓటర్లలో దాదాపు 60 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత పదేళ్లలో రష్యా పార్లమెంటరీ ఎన్నికల్లో ఇదే అత్యధిక పోలింగ్‌గా నిలిచింది. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు మూడు రోజులపాటు ప్రత్యక్ష ఓటింగ్‌తోపాటు పలు ప్రాంతాల్లో ఆన్‌లైన్ ఓటింగ్‌కు అవకాశం కల్పించారు.

ప్రతిపక్ష పార్టీలకు పరిమిత అవకాశాలు

ఈ ఎన్నికల్లో ప్రభుత్వానికి మద్దతు ఇచ్చే పలు చిన్న పార్టీలు 97 స్థానాలు గెలుచుకోగా, నాలుగు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని బహిరంగంగా విమర్శించిన లిబరల్ పార్టీ 'యాబ్లోకో'ను రష్యా సుప్రీంకోర్టు గత నెలలో ఎన్నికలకు దూరంగా ఉంచింది. దీంతో బలమైన ప్రతిపక్షం లేకుండానే ఎన్నికలు జరిగాయని పశ్చిమ దేశాలు విమర్శించాయి.

పోలింగ్ వేళ డ్రోన్ దాడులు

ఎన్నికల సమయంలో ఉక్రెయిన్ భారీ డ్రోన్ దాడులకు పాల్పడిందని రష్యా ప్రకటించింది. మాస్కోపై 450 డ్రోన్లతో దాడి జరిగిందని, వాటిని అడ్డుకున్నామని మేయర్ తెలిపారు. దాడుల్లో ముగ్గురు పౌరులు మృతి చెందగా, 38 మంది గాయపడ్డారని వెల్లడించారు. ఆరు మంది పోలింగ్ సిబ్బంది మృతి చెందారని, 75 పోలింగ్ కేంద్రాలు ధ్వంసమయ్యాయని రష్యా ఎన్నికల సంఘం తెలిపింది.

2022లో ఉక్రెయిన్‌పై రష్యా పూర్తిస్థాయి యుద్ధం ప్రారంభించిన తర్వాత జరిగిన తొలి పార్లమెంటరీ ఎన్నికలు కావడంతో ఈ ఎన్నికలకు ప్రాధాన్యం ఏర్పడింది. రష్యా ఆక్రమించిన ఉక్రెయిన్ ప్రాంతాలతోపాటు క్రిమియాలోనూ పోలింగ్ నిర్వహించడాన్ని ఉక్రెయిన్ తీవ్రంగా ఖండించింది.

## హోర్ముజ్ జలసంధి తెరిచేందుకు ఇరాన్ 7 రోజుల ప్రణాళిక

### అమెరికాతో ఒప్పందానికి ముందు ప్రతిపాదన.. నవంబర్ మధ్యంతర ఎన్నికలలోపే డీల్‌కు ఇరాన్ ఆసక్తి

బలగం టీవీ, హైదరాబాద్

హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు ఇరాన్ అమెరికాకు ఏడు రోజుల ప్రణాళికను ప్రతిపాదించింది. కొన్ని షరతులను అమెరికా అంగీకరిస్తే ఏడు రోజుల్లో జలసంధిని తెరిచి, అనంతరం విస్తృత శాంతి ఒప్పందం, అణు కార్యక్రమంపై చర్చలను పునఃప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ తెలిపారు. ఈ ప్రతిపాదనను మధ్యవర్తుల ద్వారా అమెరికాకు చేరవేసినట్లు వెల్లడించారు.

మధ్యంతర ఎన్నికలలోపే ఒప్పందం

అమెరికా నవంబర్ మధ్యంతర ఎన్నికలకు ముందే ఒప్పందం కుదుర్చుకోవాలని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఆకాంక్ష వ్యక్తం చేసినట్లు సమాచారం. హోర్ముజ్ జలసంధి పునఃప్రారంభం, కాల్పుల విరమణ, అమెరికా సైనిక ఒత్తిడి తగ్గింపు వంటి అంశాలు ప్రతిపాదనలో ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి.

# ఆసియా క్రీడల్లో భారత్‌కు షూటింగ్ స్వర్ణం.. రజతం




**కబడ్డీ ఫైనల్లోకి పురుషుల, మహిళల జట్లు**

బలగం టీవీ, హైదరాబాద్

ఆసియా క్రీడల్లో భారత్‌కు శుక్రవారం షూటింగ్‌లో స్వర్ణం, రజతం లభించాయి. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో కమల్‌జీత్, సురుచి ఇందర్‌సింగ్ స్వర్ణం సాధించగా.. పురుషుల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్స్ టీమ్ విభాగంలో ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్, రుద్రాంక్ష్ పాటిల్, నీరజ్ కుమార్ రజతం గెలుచుకున్నారు. మరోవైపు కబడ్డీలో భారత పురుషుల, మహిళల జట్లు ఫైనల్‌కు చేరాయి.

షూటింగ్‌లో స్వర్ణం

10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఫైనల్లో కమల్‌జీత్, సురుచి ఇందర్‌సింగ్ జోడీ 484.6 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి భారత్‌కు స్వర్ణం అందించింది. దక్షిణ కొరియా 478 పాయింట్లతో రజతం, ఇరాన్ 415.8 పాయింట్లతో కాంస్యం సాధించాయి. అర్హత పోటీల్లోనూ భారత జోడీ 587–29ఎక్స్ పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది.

రైఫిల్‌లో రజతం

పురుషుల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్స్ టీమ్ విభాగంలో ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్, రుద్రాంక్ష్ పాటిల్, నీరజ్ కుమార్ 1762–94ఎక్స్ పాయింట్లతో రజతం గెలిచారు. చైనా 1766 పాయింట్లతో స్వర్ణం సాధించగా.. దక్షిణ కొరియా 1751 పాయింట్లతో కాంస్యం దక్కించుకుంది. వ్యక్తిగత విభాగంలో ఐశ్వర్య ఐదో స్థానంలో, నీరజ్ ఎనిమిదో స్థానంలో నిలిచారు.

కబడ్డీలో ఫైనల్‌కు

మహిళల కబడ్డీ సెమీఫైనల్లో భారత్ 48–24తో నేపాల్‌ను ఓడించి ఫైనల్‌కు చేరింది. పురుషుల జట్టు కూడా థాయ్‌లాండ్‌పై 66–28తో ఘన విజయం సాధించి తుదిపోరుకు అర్హత సాధించింది. ఇరు జట్లు సెప్టెంబర్ 26న ఇరాన్‌తో స్వర్ణ పతకం కోసం తలపడనున్నాయి.

స్క్వాష్‌లో పతకాలు ఖాయం

మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో అనహత్ సింగ్.. సహచర క్రీడాకారిణి తన్వి ఖన్నాపై విజయం సాధించి పతకం ఖాయం చేసుకుంది. పురుషుల సింగిల్స్‌లో అభయ్ సింగ్ జపాన్‌కు చెందిన ర్యునోసుకే సుక్యూను 3–0తో ఓడించి సెమీఫైనల్‌కు చేరాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో జోషనా చిన్నప్ప–వేలవన్ సెంథిల్‌కుమార్ జోడీ కూడా సెమీఫైనల్‌కు చేరడంతో మరో పతకం ఖాయమైంది. వీర్ చోత్రాని మాత్రం పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో పాకిస్థాన్‌కు చెందిన మహ్మద్ ఇర్ఫాన్ చేతిలో ఓడిపోయాడు.

టేబుల్ టెన్నిస్‌లోనూ పతకం ఖాయం

మిక్స్‌డ్ డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లో మనుష్ షా–దియా చితాలే జోడీ హాంకాంగ్‌కు చెందిన వాంగ్ చున్ టింగ్–డూ హోయి కెమ్ జోడీని ఓడించి సెమీఫైనల్‌కు చేరింది. దీంతో భారత్‌కు మరో పతకం ఖాయమైంది. హర్మీత్ దేశాయ్–యశస్విని ఘోర్‌పడే జోడీ మాత్రం చైనా జోడీ చేతిలో క్వార్టర్‌ఫైనల్లో ఓడిపోయింది.



హాకీలో జపాన్‌పై విజయం

మహిళల హాకీ పూల్-బి మ్యాచ్‌లో భారత్ 3–1తో జపాన్‌ను ఓడించింది. 3–0 ఆధిక్యంలోకి వెళ్లిన భారత్.. చివర్లో జపాన్ ఒక గోల్ సాధించినప్పటికీ విజయాన్ని నమోదు చేసింది. దీంతో భారత్ సెమీఫైనల్‌కు చేరింది.

బాక్సింగ్‌లో సచిన్ ముందంజ

పురుషుల 60 కిలోల విభాగంలో సచిన్ ప్రీక్వార్టర్‌ఫైనల్లో యూఏఈకి చెందిన అబు జాజెహ్ మహ్మద్‌ను 4–1తో ఓడించి క్వార్టర్‌ఫైనల్‌కు చేరాడు.

ఈతలో ముగ్గురు ఫైనల్‌కు

పురుషుల 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో రిషభ్ దాస్, ఉత్కర్ష్ పాటిల్ ఫైనల్‌కు చేరారు. 200 మీటర్ల బటర్‌ఫ్లైలో సాజన్ ప్రకాశ్ తన హీట్‌లో మూడో స్థానంలో నిలిచి తుదిపోటీకి అర్హత సాధించాడు. 50 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్‌లో దనుష్ సురేశ్ ఫైనల్‌కు చేరలేకపోయాడు. 400 మీటర్ల ఫ్రీస్టైల్‌లో దక్షన్ శశికుమార్, అనీష్ సునీల్‌కుమార్ గౌడ నిష్క్రమించారు.

ఫెన్సింగ్‌లో నిరాశ

పురుషుల ఫాయిల్ టీమ్ హాంకాంగ్ చేతిలో ప్రీక్వార్టర్‌ఫైనల్లో ఓడిపోయి నిష్క్రమించింది. మహిళల ఎపీ టీమ్ కూడా ఉజ్బెకిస్థాన్ చేతిలో ఓటమితో పోటీ నుంచి వైదొలిగింది.




## 10,000 మీటర్ల పరుగులో గుల్వీర్ సింగ్ చారిత్రాత్మక రజతం!

**ఆసియా గేమ్స్ 10వేల మీటర్ల విభాగంలో రెండు పతకాలు సాధించిన తొలి భారతీయుడిగా రికార్డు!**

**బహ్రెయిన్ అథ్లెట్లతో హోరాహోరీ పోరు; 28:29.38 నిమిషాల్లో లక్ష్యాన్ని చేరి సిల్వర్ మెడల్ సొంతం**

బలగం టీవీ, హైదరాబాద్

జపాన్‌లోని మిజుహో పార్క్ అథ్లెటిక్ స్టేడియంలో జరుగుతున్న 20వ ఆసియా క్రీడలలో భారత సుదీర్ఘ దూర రేసర్ (డిస్టెన్స్ రన్నర్) గుల్వీర్ సింగ్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. శుక్రవారం జరిగిన పురుషుల 10,000 మీటర్ల రేసులో ఆయన రజత పతకం సాధించి, ఆసియా గేమ్స్ చరిత్రలోనే ఈ విభాగంలో రెండు పతకాలు గెలుచుకున్న మొదటి భారతీయ అథ్లెట్‌గా నిలిచాడు.

ముఖ్య విశేషాలు:

అద్భుత సమయం: 28 ఏళ్ల గుల్వీర్ సింగ్ 25 ల్యాప్‌ల ఈ సుదీర్ఘ రేసును 28 నిమిషాల 29.38 సెకన్లలో (28:29.38) పూర్తి చేసి రెండో స్థానంలో నిలిచాడు. 2023 హాంగ్‌జౌ ఆసియా గేమ్స్‌లో సాధించిన కాంస్య పతకం (బ్రోంజ్) కంటే ఈసారి తన ప్రదర్శనను మెరుగుపరుచుకుని రజతంతో మెరిసాడు.

హోరాహోరీ రేసు: బహ్రెయిన్ అథ్లెట్ బిర్హాను బలేవ్ 28:27.51 నిమిషాల సమయంతో స్వర్ణ పతకం సాధించగా, ఆయన కంటే కేవలం 1.87 సెకన్ల వ్యవధితో గుల్వీర్ రజతాన్ని దక్కించుకున్నాడు. బహ్రెయిన్‌కే చెందిన అల్బర్ట్ కిప్తూ (28:34.38) మూడో స్థానంలో నిలిచి కాంస్యం గెలుచుకున్నాడు.

చారిత్రాత్మక రికార్డు: ఆసియా క్రీడల పురుషుల 10,000 మీటర్ల విభాగంలో భారత్ తరఫున వరుసగా రెండు ఆసియాడ్ పతకాలు సాధించిన ఏకైక అథ్లెట్‌గా గుల్వీర్ రికార్డు పుటలకెక్కాడు.

2,000 మీటర్ల దూరం మిగిలి ఉండగా అగ్ర సమూహంలోకి చేరిన గుల్వీర్, చివరి ల్యాప్‌లో బహ్రెయిన్ రన్నర్లకు గట్టి పోటీ ఇస్తూ అద్భుతమైన ఫినిషింగ్‌తో భారత్‌కు పతకాన్ని అందించాడు. భారత సైన్యంలో నాయబ్ సుబేదార్‌గా విధులు నిర్వహిస్తున్న గుల్వీర్ సింగ్ ఖాతాలో 5,000మీ, 10,000మీ జాతీయ రికార్డులు కూడా ఉన్నాయి.

## మిక్స్డ్ రిలే, మహిళా క్రికెట్ విజేతలకు రూ. 50 లక్షలు, రూ. 75 లక్షల ఆర్థిక సాయం ప్రకటన!

**క్రీడాకారుల ప్రతిభకు గుర్తింపుగా ప్రోత్సాహకాలు అందిస్తున్న తమిళనాడు ప్రభుత్వం**

బలగం టీవీ, హైదరాబాద్



జపాన్‌లో జరుగుతున్న 20వ ఆసియా క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి పతకాలు సాధించిన తమిళనాడుకు చెందిన అథ్లెట్లకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ భారీ నగదు బహుమతులను ప్రకటించారు. రాష్ట్రంలోని క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంలోనూ, విజేతలను ఆదుకోవడంలోనూ తమిళనాడు ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.

ఆసియా గేమ్స్ 4×400 మీటర్ల మిక్స్‌డ్ రిలే పోటీల్లో భారత జట్టు రజత పతకం (సిల్వర్ మెడల్) సాధించడంలో కీలక పాత్ర పోషించిన తమిళనాడు అథ్లెట్లు విద్య రామరాజ్, విశాల్‌లకు చెరో రూ. 50 లక్షల చొప్పున నగదు పురస్కారం అందజేయనున్నట్లు సీఎంఓ వెల్లడించింది. తమిళనాడు స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అథారిటీ (SDAT) ఆధ్వర్యంలోని 'ఎలైట్ స్పోర్ట్స్‌పర్సన్ స్కీమ్' కింద ఈ ఆర్థిక సాయాన్ని పంపిణీ చేయనున్నారు. విద్య రామరాజ్, విశాల్, మను, పూవమ్మలతో కూడిన భారత బృందం 3:14.46 సెకన్లలో రేసును పూర్తి చేసి ద్వితీయ స్థానంలో నిలిచింది. మిక్స్‌డ్ రిలే విభాగంలో భారత్‌కు ఇది వరుసగా మూడో ఆసియాడ్ పతకం కావడం విశేషం.

మరోవైపు, ఆసియా క్రీడల్లో మహిళల క్రికెట్ విభాగంలో స్వర్ణ పతకం గెలుచుకున్న భారత జట్టులోని తమిళనాడు యువ క్రీడాకారిణి జి. కమలినికి రూ. 75 లక్షల నజరానాను ముఖ్యమంత్రి విజయ్ ప్రకటించారు. విద్య రామరాజ్, విశాల్, కమలిని సాధించిన ఈ విజయాలు తమిళనాడు యువతకు గొప్ప స్ఫూర్తినిస్తాయని, భవిష్యత్తులో వీరు మరిన్ని మైలురాళ్లను అధిగమించి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ సీఎం విజయ్ అభినందనలు తెలిపారు.

# అఫ్గాన్‌పై నేపాల్ సంచలన విజయం

**5 వికెట్ల తేడాతో గెలుపు.. గ్రూప్-ఏలో అగ్రస్థానంలో అఫ్గాన్**

బలగం టీవీ, హైదరాబాద్

ఆసియా క్రీడలు–2026లో నేపాల్ సంచలన విజయం నమోదు చేసింది. పురుషుల క్రికెట్ లీగ్ దశలో అఫ్గానిస్థాన్‌ను 5 వికెట్ల తేడాతో ఓడించింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో నేపాల్ బౌలర్లు, బ్యాటర్లు సమష్టిగా రాణించడంతో అఫ్గాన్‌కు ఓటమి తప్పలేదు. అయితే మెరుగైన రన్‌రేట్ కారణంగా అఫ్గానిస్థాన్ గ్రూప్-ఏలో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

ముందుగా బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్థాన్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 102 పరుగులకే పరిమితమైంది. ఫైసల్ ఖాన్ అహ్మద్‌జాయ్ 30, నజిబుల్లా జద్రాన్ 30 పరుగులతో టాప్ స్కోరర్లుగా నిలిచారు. నంగేయాలియా ఖాన్ 17 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. నేపాల్ బౌలర్లలో కుశాల్ భుర్టెల్ 21 పరుగులకు నాలుగు వికెట్లు పడగొట్టగా.. లలిత్ రాజ్‌బన్షి 13 పరుగులకు మూడు వికెట్లు తీశాడు.

అనంతరం లక్ష్య ఛేదనలో నేపాల్ 17.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 103 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. సుందీప్ జోరా 34, రోహిత్ పాడెల్ 33 నాటౌట్‌తో రాణించారు. అఫ్గాన్ బౌలర్లలో అరబ్ గుల్, అబ్దోల్లా అహ్మద్‌జాయ్, ఫారిదూన్ దావుద్జాయ్ తలో వికెట్ తీశారు. అఫ్గానిస్థాన్‌పై నేపాల్‌కు ఇదే తొలి విజయం.

క్వార్టర్స్ చేరాలంటే..

అఫ్గానిస్థాన్ ఇప్పటికే జపాన్‌పై విజయం సాధించి, నేపాల్ చేతిలో ఓడింది. గ్రూప్-ఏలో అఫ్గాన్ చివరి మ్యాచ్‌ను జపాన్‌తో ఆడనుంది. క్వార్టర్‌ఫైనల్ చేరాలంటే జపాన్‌పై నేపాల్ విజయం సాధించాల్సి ఉంటుంది. లేదంటే జపాన్ తక్కువ రన్‌రేట్‌తో గెలవాల్సి ఉంటుంది.



ఆసియా క్రీడల క్రికెట్‌లో మొత్తం 10 జట్లు పోటీపడుతున్నాయి. భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక జట్లు నేరుగా క్వార్టర్‌ఫైనల్‌కు అర్హత సాధించాయి. ఆతిథ్య జపాన్‌తో పాటు అఫ్గానిస్థాన్, నేపాల్, మలేషియా, హాంగ్‌కాంగ్, ఒమన్ గ్రూప్ దశలో పోటీపడుతున్నాయి. రెండు గ్రూపుల్లో టాప్-2లో నిలిచిన జట్లు క్వార్టర్‌ఫైనల్‌కు చేరనున్నాయి.




## పోల్‌వాల్ట్‌లో బరానిక చరిత్రాత్మక పతకం

**ఆసియా క్రీడల్లో భారత్‌కు తొలిసారి పతకం**

బలగం టీవీ, హైదరాబాద్

ఆసియా క్రీడల్లో మహిళల పోల్‌వాల్ట్‌లో బరానిక ఎలంగోవన్ చరిత్ర సృష్టించింది. శుక్రవారం జరిగిన ఫైనల్లో 4.15 మీటర్ల ఎత్తును అధిగమించి కాంస్య పతకం సాధించింది. తద్వారా ఆసియా క్రీడల్లో పోల్‌వాల్ట్‌లో భారత్‌కు తొలి పతకాన్ని అందించిన అథ్లెట్‌గా 29 ఏళ్ల తమిళనాడుకు చెందిన బరానిక రికార్డు సృష్టించింది.

ఫైనల్లో తీవ్ర ఒత్తిడిని అధిగమించిన బరానిక ఆత్మవిశ్వాసంతో పోటీపడి 4.15 మీటర్ల ఎత్తును విజయవంతంగా అధిగమించింది. దీంతో మూడో స్థానాన్ని సొంతం చేసుకుని చారిత్రాత్మక పతకాన్ని ఖాయం చేసుకుంది. జాతీయ స్థాయిలో ఇప్పటికే రికార్డులు నెలకొల్పిన బరానిక.. ఆసియా క్రీడల్లోనూ అద్భుత ప్రదర్శనతో తన సత్తా చాటింది.

ఇటీవల మహిళల 10 వేల మీటర్ల పరుగులో సీమా కుమారి పతకం సాధించగా.. తాజాగా బరానిక కూడా పతకంతో మెరిసింది. దీంతో నగోయాలో భారత అథ్లెట్ల పతక వేట కొనసాగుతోంది.

# ఆస్ట్రేలియా-ఏ పై ఇండియా-ఏ ఘన విజయం

**162 పరుగుల తేడాతో ఆసీస్ చిత్తు!**

**మెరిసిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ షామ్స్ ములానీ.. మ్యాచ్‌లో ఏడు వికెట్లతో చెలరేగిన ముంబై స్పిన్నర్!**

**కుమార కుషాగ్రాకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్**

**సెప్టెంబర్ 29 నుంచి రెండో అనధికారిక టెస్టు షురూ**

బలగం టీవీ, హైదరాబాద్

ఆస్ట్రేలియా-ఏ జట్టుతో జరిగిన నాలుగు రోజుల అనధికారిక తొలి టెస్టు మ్యాచ్‌లో ఇండియా-ఏ జట్టు 162 పరుగుల భారీ తేడాతో ఘన విజయాన్ని సాధించింది. పుదుచ్చేరిలోని సీఏపీ-సీచెమ్ స్టేడియంలో జరిగిన ఈ పోరు ఆఖరి రోజైన శుక్రవారం లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ షామ్స్ ములానీ, పేసర్ అన్షుల్ కాంబోజ్ విజృంభించడంతో ఆస్ట్రేలియా బ్యాటర్లు నిలవలేకపోయారు. మొదటి ఇన్నింగ్స్‌లో ఇండియా-ఏ 334 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 199 పరుగులు చేయగా, ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 171 పరుగులకే పరిమితమైన సంగతి తెలిసిందే.

చివరి రోజు ఆటలో 55 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా-ఏ జట్టు భోజన విరామానికి 185 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి తీవ్ర కష్టాల్లో పడింది. ఆ తర్వాత లంచ్ అనంతరం కొద్దిసేపటికే 200 పరుగులకు ఆలౌటైంది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో ఫెర్గస్ ఓ నీల్ చేసిన 47 పరుగులే అత్యధికం. భారత బౌలర్లలో షామ్స్ ములానీ రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు (3/57) పడగొట్టగా, తుషార్ దేశ్‌పాండే 3/14, అన్షుల్ కాంబోజ్ 2/25, తనుష్ కోటియాన్ 2/57 చొప్పున వికెట్లు తీసి ఆసీస్ పతనాన్ని శాసించారు. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన ములానీ, ఈ మ్యాచ్‌లో మొత్తంగా 7 వికెట్లతో రాణించాడు.



ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్‌తో అకట్టుకున్న కుమార కుషాగ్రాకు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది. కాగా, రెండు టెస్టుల సిరీస్‌లో తొలి మ్యాచ్ గెలిచి ఇండియా-ఏ 1-0 ఆధిపత్యంలోకి రాగా, రెండో అనధికారిక టెస్టు మ్యాచ్ సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 2 వరకు జరగనుంది. అనంతరం ఇరు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల ఏకదిన (వన్డే) సిరీస్ ప్రారంభం కానుంది.




## షాట్‌పుట్‌లో మన్‌ప్రీత్‌కు కాంస్యం

**17.17 మీటర్ల దూరం విసిరి పతకం.. 100 మీటర్లలో నిరాశపరిచిన భారత అథ్లెట్లు**

బలగం టీవీ, హైదరాబాద్

ఆసియా క్రీడల్లో భారత షాట్‌పుటర్ మన్‌ప్రీత్ కౌర్ కాంస్య పతకంతో మెరిసింది. శుక్రవారం జరిగిన మహిళల షాట్‌పుట్ ఫైనల్లో మన్‌ప్రీత్ ఇనుప గుండును 17.17 మీటర్ల దూరం విసిరి మూడో స్థానంలో నిలిచింది. దీంతో ఆసియా క్రీడల మహిళల షాట్‌పుట్‌లో పతకం సాధించిన మూడో భారత మహిళగా చరిత్ర సృష్టించింది.

మన్‌ప్రీత్ కంటే ముందు 1951లో బర్బరా వెబ్‌స్టర్, 2023లో కిరణ్ బలియన్ ఈ విభాగంలో కాంస్య పతకాలు సాధించారు. తాజాగా మన్‌ప్రీత్ కూడా వారి సరసన చేరింది. ఇదే ఫైనల్లో భారత క్రీడాకారిణి కృష్ణ జయశంకర్ మీనన్ 16.50 మీటర్ల దూరంతో ఐదో స్థానంలో నిలిచింది.

మరోవైపు 100 మీటర్ల పరుగులో పతకంపై ఆశలు పెట్టుకున్న భారత అథ్లెట్లు గురిందెర్వీర్ సింగ్, అనిమేశ్ కుజుర్ నిరాశపరిచారు. పోటీలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు.

# ఓమన్‌పై హాంకాంగ్ ఘన విజయం






**41 పరుగుల తేడాతో గెలుపు.. మూడు వికెట్లతో మెరిసిన ఆయుష్ శుక్లా**

బలగం టీవీ, హైదరాబాద్

ఆసియా క్రీడల పురుషుల క్రికెట్‌లో హాంకాంగ్ ఓమన్‌పై 41 పరుగుల తేడాతో విజయం సాధించింది. నిషిన్‌లో శుక్రవారం జరిగిన తక్కువ స్కోరింగ్ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన హాంకాంగ్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 121 పరుగులు చేసింది. అనంతరం ఓమన్ 12 ఓవర్లలో 6 వికెట్లకు 80 పరుగులకే పరిమితమైంది.

హాంకాంగ్ బ్యాటర్లలో హఫీజ్ ఖాన్ 37 బంతుల్లో 33 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. బాబర్ హయత్ 23, యాసిమ్ ముర్తాజా 18 నాటౌట్, ఎహ్సాన్ ఖాన్ 16 పరుగులు చేశారు. ఓమన్ బౌలర్లలో మహ్మద్ అల్ బలూషి మూడు వికెట్లు తీశాడు.

లక్ష్య ఛేదనలో ఓమన్‌ను హాంకాంగ్ బౌలర్ ఆయుష్ శుక్లా దెబ్బతీశాడు. తొలి ఐదు ఓవర్లలోనే నాలుగు వికెట్లు పడగా.. అందులో మూడు ఆయుష్ శుక్లానే తీశాడు. అతడు 23 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టాడు. మహ్మద్ గజన్‌ఫర్ రెండు వికెట్లు తీశాడు. ఓమన్ బ్యాటర్లలో కెప్టెన్ సుఫ్యాన్ మెహమూద్ 35 బంతుల్లో 26 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. షుఐబ్ అల్ బలూషి 20 పరుగులు చేశాడు.

ఈ విజయంతో హాంకాంగ్ గ్రూప్-బి పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి చేరింది. ఓమన్‌కు కూడా తదుపరి మ్యాచ్‌లో మలేషియాను ఓడిస్తే పాయింట్ల పరంగా హాంకాంగ్‌ను సమం చేసే అవకాశం ఉంది.

# CINEMA

## 'కాకా' డబ్బింగ్ షురూ



అగ్ర నటుడు చిరంజీవి 'కాకా' చిత్రం జనవరి 13న సంక్రాంతి బరిలో ప్రేక్షకుల ముందుకురాబోతున్న విషయం తెలిసిందే. ఫ్యామిలీ, యాక్షన్ అంశాల కలబోతగా పవర్‌ఫుల్ కథాంశంతో దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్‌కు మంచి స్పందన లభించింది. ఈ చిత్రంలో చిరంజీవి కదిరి కాళిదాస్‌గా కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన డబ్బింగ్ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం ఓ వీడియోను షేర్ చేసింది. షూటింగ్‌తో పాటు పోస్ట్‌ప్రొడక్షన్‌ను సమాంతరంగా నిర్వహిస్తున్నామని, త్వరితగతిన అన్ని కార్యక్రమాల్ని పూర్తి చేసి ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో చిత్రాన్ని విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. అనశ్వర రాజన్, నివేదా పేతురాజ్, సునీల్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, నిర్మాత: వెంకట్ కె నారాయణ, రచన-దర్శకత్వం: బాబీ కొల్లి.

## ప్రపంచంతో పోరాడుతా!



వివాహం తర్వాత మానసికంగా దృఢంగా మారారు రష్మిక మందన్నా. ఆమె ఎక్కడ మాట్లాడినా ఆ మాటల్లో ఓ పరిపూర్ణత్వం గోచరిస్తున్నది. తాజాగా ఇంటి ఇల్లాలుగా తన బాధ్యతల గురించి అద్భుతంగా మాట్లాడారామె. 'నా కుటుంబం అభ్యున్నతే నాకు ముఖ్యం. ఇప్పుడు ఇల్లాలిని మాత్రమే. త్వరలో తల్లిని కూడా అవుతా. అప్పుడు నా పిల్లల భద్రత కోసం, వారి సంతోషం కోసం అవసరమైతే ప్రపంచంతో పోరాడతా. నా కుటుంబానికి అందాల్సిన ప్రశాంతత, భద్రత విషయంలో రాజీపడను. మానవ సంబంధాలు, భావోద్వేగ అనుబంధాలకే నా ప్రథమ ప్రాధాన్యత' అని రష్మిక పునరుద్ఘాటించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి.



## నవంబర్ 20న థియేటర్లలోకి పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్!

కార్తిక్ జయంతి హీరోగా తెలుగు చలనచిత్ర పరిశ్రమకు పరిచయమవుతున్న వినూత్న యాక్షన్ ఎంటర్టైనర్ "రాయవలస". రాధిక జయంతి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను ఝఎంబచీ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాత గోపీ కృష్ణ జె ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర టీజర్ సినిమాపై అంచనాలు పెంచింది. డెబ్యూ హీరో అయినప్పటికీ కార్తిక్ జయంతి పవర్‌ఫుల్, ఇంటెన్స్ లుక్‌తో అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. తాజాగా ఈ చిత్ర యూనిట్ సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. ఈ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాను నవంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. రిలీజ్ డేట్ సందర్భంగా విడుదల చేసిన ప్రత్యేక పోస్టర్లో కార్తిక్ జయంతి చేతిలో త్రిశూలం పట్టుకుని అమ్మవారం విగ్రహం ముందు నిలబడి ఉన్న దృశ్యం ఎంతో పవర్‌ఫుల్‌గా, భక్తి, మాస్ ఎలిమెంట్స్ మేళవింపుగా ఉంది. ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో కార్తిక్ జయంతికి జోడీగా శ్రీష నులు హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే సీనియర్, నూతన నటీనటుల కలయికతో ఈ సినిమా రూపుదిద్దుకుంది. అన్నపూర్ణమ్మ, అనిత చౌదరి, జయప్రకాశ్, రవి వర్మ, కాశీ విశ్వనాథ్ వంటి సీనియర్ నటులతో పాటు త్రినాథ్ రావు, సుహాస్, కంచరపాలెం రాజు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రతి ఒక్కరి పాత్ర కథను మలుపు తిప్పే విధంగా డిజైన్ చేసినట్లు చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రానికి అర్జున్ బాలా సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. పూర్ణ చారి, కార్తిక్ జయంతి, తరుణ్ సైదులు లిరిక్స్ అందించగా.. రాహుల్ సిప్లిగంజ్, ధనుంజయ్, రోహిత్ పరిటాల, రమ్య బెహరా, సాహితి చాగంటి, సౌజన్య భగవతుల, వాగ్దేవి, అర్జున్, కార్తిక్ జయంతి వంటి ప్రముఖ గాయకులు పాటలను ఆలపించారు. భావోద్వేగం, యాక్షన్, సంగీతం కలగలిపిన కంప్లీట్ ఎంటర్‌టైనర్‌గా "రాయవలస" ప్రేక్షకులను అలరించనుంది. వీఆర్కే నాయుడు(కిట్టు) సినిమాటోగ్రఫీ, గ్యారీ బీహెచ్ ఎడిటింగ్, మల్లేశ్ షాలియోన్ ఫైట్స్, రాజ్ పైడే కొరియోగ్రఫీ ఈ సినిమాకు మరింత సాంకేతిక బలాన్ని చేకూర్చాయి. ఈ సినిమా నవంబర్ 20న థియేటర్లలో బాక్సాఫీస్ వద్ద సందడి చేయడానికి సిద్ధంగా ఉంది.

## డబ్బు కోసం నాని సినిమాలు చేయరు

ది ప్యారడైజ్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చారు నేచురల్ స్టార్ నాని. రెండేళ్లుగా ఈ సినిమా కోసం ఆయన ఎంతో కష్టపడ్డారు. చివరికి సెప్టెంబర్ 24న ది ప్యారడైజ్ వరల్డ్ వైడ్‌గా రిలీజైంది. తొలిరోజే వరల్డ్ వైడ్‌గా 88 కోట్ల రూపాయలకు పైగా ఓపెనింగ్స్ రాబట్టి నాని కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ రాబట్టింది ఈ సినిమా. మిక్స్‌డ్ టాక్ వచ్చినప్పటికీ నాని ఈ సినిమాను తన భుజాలపై మోస్తున్నారు. సినిమాపై విమర్శలు వచ్చినా నాని నటనను, ఆయన కష్టాన్ని మాత్రం ప్రశంసిస్తున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి నుంచి స్టార్ హీరో వరకు ఎదిగి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు నాని. కెరీర్‌లో ఎంతోమంది హీరోయిన్లతో నాని పనిచేశారు. ఈ క్రమంలోనే నానిపై ప్రశంసలు కురిపించారు ప్రియాంక మోహన్. ఈ వివరాల్లోకి వెళితే.. కర్ణాటకకు చెందిన ప్రియాంక మోహన్.. తొలుత కన్నడంలోనే ఒంద కథ హెల్లాతో హీరోయిన్‌గా కెరీర్ ఆరంభించారు. ఆ తర్వాత తమిళం, తెలుగు భాషల్లోనూ ఎంట్రీ ఇచ్చారు. తెలుగులో తన మొదటి సినిమా నానితోనే కావడం విశేషం. అదే గ్యాంగ్ లీడర్... అనంతరం కొంతకాలానికి సరిపోదా శనివారం సినిమాతో మరోసారి నానితో జత కలిశారు ప్రియాంక. కోలీవుడ్‌లో క్రేజీ ప్రాజెక్ట్స్‌లో అవకాశం దక్కడంతో అక్కడ బిజీ అయ్యారు. ఈ దశలో తెలుగులో పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ సరసన నటించే ఛాన్స్ కొట్టేసింది ప్రియాంక. సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఓజీలో కన్మణిగా, పవన్‌కు భార్యగా అద్భుతంగా నటించారు. తర్వాత మేడ్ ఇన్ కొరియా అని సినిమాతో ఏకంగా ఇంటర్నేషనల్ రేంజ్‌కి దూసుకెళ్లారు ప్రియాంక మోహన్. ప్రస్తుతం తమిళంలో మంజనాత్తి, ఏజీఎస్ 29తో పాటు కావిన్ హీరోగా నటిస్తోన్న ఓ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. దీనితో పాటు తన మాతృభాష కన్నడంలో 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్‌లో చేస్తున్నారు. ఆశ్చర్యకరంగా ఓజీ అంతటి బ్లాక్‌బస్టర్ అయినప్పటికీ తెలుగులో ప్రియాంకకు అవకాశాలు రావడం లేదు. అయితే వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో మాస్ మహారాజా రవితేజ ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.. ఈ మూవీలో హీరోయిన్‌గా ప్రియాంకను ఎంపిక చేసినట్లుగా వార్తలు వస్తున్నాయి. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. ఇదిలాఉండగా.. కొద్దిరోజుల క్రితం ఓ





ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో హీరో నానిపై ప్రశంసలు కురిపించారు ప్రియాంక. మన ఆలోచనా విధానం, ప్రవర్తన సరిగా ఉంటే ప్రజలు మన వెంటే ఉంటారు. నా దృష్టిలో నిజమైన విజయం అంటే ప్రజల హృదయాల లో శాశ్వత స్థానాన్ని సంపాదించుకోవడమే. కేవలం ప్రతిభ, కఠోర శ్రమ, నిజాయితీ, తోటి నటీనటులు, సహచరుల పట్ల చూపే గౌరవం ద్వారా నాని ఈ స్థాయికి చేరుకున్నారు. అదే ఆయనను నిజమైన స్టార్‌గా నిలబెట్టిందని ప్రియాంక చెప్పారు. కేవలం డబ్బు సంపాదించడం కోసమే నాని సినిమాలు చేయరు.. సినిమాపై ప్యాషన్‌తో వైవిధ్యమైన స్క్రిప్ట్‌లు ఎంచుకుం టాడు. నా తొలి చిత్రం నానితోనే కావడం నా అదృష్టం. షూటింగ్ సమయంలో నాని నాకు అండగా నిలిచారు.. నాకు సౌకర్యవంతంగా ఉండేలా చేయడం వల్లే కొత్త అమ్మాయిని అన్న ఫీలింగ్ అనిపించలేదు. నానికి సినిమాలంటే పిచ్చి.. విరామ సమయంలోనూ తన పాత్ర ఏంటీ? ఇంకా బెటర్‌మెంట్ కోసం ఆలోచిస్తుంటాడు.

## నెగెటివ్ టాక్ ఉన్నా తగ్గని 'ది ప్యారడైజ్' జోరు..

### రెండో రోజూ రూ.20 కోట్లకు పైగా గ్రాస్!

నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కిన 'ది ప్యారడైజ్' విడుదల తర్వాత మిక్స్‌డ్ టాక్ ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. సినిమాపై కొంత నెగెటివ్ టాక్ వచ్చినప్పటికీ.. బాక్సాఫీస్ దగ్గర మాత్రం ఆ ప్రభావం వెంటనే కనిపించలేదని ట్రేడ్ వర్గాల సమాచారం చెబుతోంది. ముఖ్యంగా సాధారణంగా భారీ అంచనాలతో వచ్చిన సినిమాకు మొదటి రోజు తర్వాత పూర్తిగా నెగెటివ్ టాక్ వస్తే రెండో రోజు వసూళ్లు గణనీయంగా పడిపోతుంటాయి. కానీ 'ది ప్యారడైజ్' విషయంలో మాత్రం అలాంటి పరిస్థితి కనిపించలేదని తెలుస్తోంది. ట్రేడ్ రిపోర్టుల ప్రకారం.. విడుదలైన రెండో రోజు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.20 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించినట్లు సమాచారం..ముఖ్యంగా రెండో రోజు సెలవు రోజు కాకపోయినప్పటికీ ఈ స్థాయిలో వసూళ్లు రావడం ఆసక్తికరంగా మారింది. సినిమా గురించి ప్రేక్షకుల నుంచి మిశ్రమ అభిప్రాయాలు వ్యక్తమవుతున్న సమయంలోనూ థియేటర్లకు ప్రేక్షకులు రావడం నాని మార్కెట్‌కు నిదర్శనంగా ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇక తెలుగు రాష్ట్రాల్లోని కీలక ప్రాంతాల్లోనూ సినిమా వసూళ్లు నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా నైజాం ప్రాంతంలో 'ది ప్యారడైజ్'కు రెండో రోజు కూడా మంచి హోల్డ్ కనిపించిందని ట్రేడ్ వర్గాల సమాచారం. నాని సినిమాలకు ఈ ప్రాంతంలో ఏర్పడిన మార్కెట్, అభిమానుల్లో ఉన్న క్రేజ్ కారణంగా టాక్ మిశ్రమంగా ఉన్నప్పటికీ వసూళ్లపై వెంటనే పెద్ద ప్రభావం పడలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.నాని గత కొన్నేళ్లుగా వరుసగా విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేకమైన మార్కెట్‌ను ఏర్పరచుకున్నారు. ఆయన సినిమాలు విడుదలైనప్పుడు తొలి రోజు ఓపెనింగ్స్‌తో పాటు.. టాక్ తర్వాత కూడా కొంతవరకు వసూళ్లను నిలబెట్టుకునే స్థాయి మార్కెట్ ఏర్పడింది. 'ది ప్యారడైజ్' విషయంలోనూ అదే ప్రభావం కనిపిస్తోందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. వీకెండ్ కూడా కలిసి రావడంతో తెలుగు రాష్ట్రాల్లో సినిమా మరికొంత మెరుగైన వసూళ్లు సాధించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాల్లో అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా శని, ఆదివారాల్లో థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య





పెరిగితే సినిమా వసూళ్లకు మరింత ఊపు వచ్చే అవకాశం ఉంది. అయితే దీర్ఘకాలిక వసూళ్లు మాత్రం ప్రేక్షకుల నుంచి వచ్చే టాక్, మౌత్ టాక్‌పై ఆధారపడి ఉంటాయి. ఇక్కడే 'ది ప్యారడైజ్'కు వచ్చిన స్పందనపై మరో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. సినిమాకు మరింత పాజిటివ్ టాక్ వచ్చి ఉంటే నాని మార్కెట్, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వ శైలి, భారీ స్థాయి యాక్షన్ కారణంగా వసూళ్లు మరింతగా పెరిగే అవకాశం ఉండేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా విడుదలకు ముందు సినిమాపై ఏర్పడిన భారీ హైప్‌ను దృష్టిలో పెట్టుకుంటే.. ప్రేక్షకుల నుంచి మరింత బలమైన స్పందన వస్తే బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం మరింత ప్రభావం చూపేదనే చర్చ ఉంది. అయితే ప్రస్తుతం అందుబాటులో ఉన్న ట్రేడ్ రిపోర్టుల ప్రకారం రెండో రోజుకే సినిమా పూర్తిగా కుప్పకూలకుండా వసూళ్లను నిలబెట్టుకోవడం 'ది ప్యారడైజ్'కు కొంత ఊరటనిచ్చే అంశంగా మారింది. ఇక వీకెండ్ ముగిసే సమయానికి సినిమా ఎంత మేరకు వసూళ్లు సాధిస్తుంది? సోమవారం నుంచి ఎలాంటి హోల్డ్ చూపిస్తుంది? అనేదే ఇప్పుడు కీలకంగా మారింది.

## నన్ను తిట్టిన పర్వాలేదు.. ఇప్పుడైనా మేల్కొండి!

### ట్రోలింగ్‌పై యాంకర్ రష్మీ ఫైర్!

టాలీవుడ్ యాంకర్, నటి రష్మీ గౌతమ్ మరోసారి సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారారు. జంతు సంక్షేమం, ముఖ్యంగా వీధి కుక్కల విషయంలో ఆమె తరచూ తన అభిప్రాయాలను వెల్లడిస్తుంటారు. ఈ క్రమంలో తాజాగా ఓ చిన్నారి మృతి ఘటన నేపథ్యంలో రష్మీని కొందరు నెటిజన్లు ప్రశ్నించారు. అంతేకాదు ఆమెపై దారుణంగా ట్రోలింగ్ కూడా జరిగింది. దీంతో ఆమె దిమ్మతిరిగిపోయేలా సమాధానమి చ్చింది. ఇటీవల కుక్క కాటు కారణంగా ఓ చిన్నారి మృతి చెందిన ఘటనపై సోషల్ మీడియాలో చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో రష్మీని ట్యాగ్ చేస్తూ ఓ నెటిజన్ ప్రశ్నించారు. వీధి కుక్కలకు మద్దతుగా మాట్లాడే ఆమె.. చిన్నారి మృతి విషయంలో ఏం చెబుతారని అడిగారు. ఆమెపై ట్రోలింగ్ కూడా చేశారు. వ్యంగంగా మీమ్స్ కూడా చేశారు. దీంతో ఆ ట్రోలింగ్‌కు రష్మీ నేరుగా సమాధానం ఇవ్వడంతో పాటు పలు కీలక అంశాలను ప్రస్తావించారు. వ్యక్తిగతంగా తనను విమర్శించడం వల్ల సమస్య పరిష్కారం కాదని ఆమె పేర్కొన్నారు. అసలు అధికారులను ప్రశ్నించాల్సిన అవసరం ఉంద ని అన్నారు. 'నన్ను అవమానించండి.. నాకు పట్టింపు లేదు' తన సోషల్ మీడియా పోస్ట్‌లో రష్మీ ఘాటుగా స్పందిం చారు. తనను అవమానించినా, కించపరిచినా, దూషించినా పట్టించుకోనని స్పష్టం చేశారు. అయితే అదే సమయంలో ప్రజ లు వ్యవస్థను ప్రశ్నించాలని కోరారు. జంతు సంక్షేమం కోసం కేటాయిస్తున్న నిధులు ఎక్కడికి వెళ్తున్నాయని ఆమె ప్రశ్నిం చారు. జంతు సంరక్షణ కేంద్రాలు ఎందుకు సరైన పరిస్థితుల్లో లేవని నిలదీశారు. ప్రభుత్వ పశువైద్య ఆసుపత్రుల్లో తగిన సదుపాయాలు ఎందుకు లేవని కూడా ప్రశ్నించారు. వీధి కుక్క ల విషయంలో రష్మీ ప్రశ్నలు వీధి కుక్కలు, పిల్లులకు సంతాన నిరోధక శస్త్రచికిత్సలు, టీకాలు సక్రమంగా ఎందుకు జరగడం లేదని రష్మీ ప్రశ్నించారు. జంతువుల సంఖ్యను నియంత్రిం చడంతో పాటు వ్యాధుల నివారణకు టీకాలు కూడా కీలకమని ఆమె తన పోస్టులో ప్రస్తావించారు. అదే సమయంలో ఆవులు, గేదెల యజమానులకు సరైన అవగాహన, మార్గదర్శకాలు ఎందుకు ఇవ్వడం లేదని అడిగారు. జంతువుల సంరక్షణకు సంబంధించిన బాధ్యతలు కేవలం కొంతమందిపైనే ఉండకూడదనే అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేశారు. రష్మీ తన పోస్ట్‌లో మరో ముఖ్యమైన అంశాన్ని కూడా ప్రస్తావించారు. వన్యప్రాణులు తరచూ మానవ నివాస ప్రాంతాల్లోకి ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. దీనికి సంబంధించిన పర్యావరణ సమస్యలపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. భవిష్యత్ తరాలకు పచ్చదనం మిగులుతుందా? అని ఆమె ప్రశ్నించారు. జంతు సంక్షేమాన్ని పర్యావరణ పరిరక్షణతో అనుసంధానిస్తూ తన అభిప్రాయాలను



వెల్లడించారు. తనను సోషల్ మీడియా లో విమర్శించే వారిని ఉద్దేశించి కూడా రష్మీ వ్యాఖ్యలు చేశారు. తన సోషల్ మీడియా పేజీలోకి వచ్చి వ్యక్తిగతంగా విమర్శించడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదని అన్నారు. కేవలం ఆన్‌లైన్‌లో వాదించుకోవడం కంటే సమస్యలపై బాధ్యత వహించాల్సిన అధికారులను ప్రశ్నించాలని సూచించారు. ప్రజలు తమ సమయాన్ని, శక్తిని సరైన దిశలో ఉపయోగించాలని కోరారు. ఈ క్రమంలో రష్మీ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.